జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 16 సంచిక 35 విశాఖపట్నం బుధవారం 27 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00




## స్కిల్ స్కామ్ పై..

## కుప్పం లక్ష్యంగా వైసీపీ ప్రచారాస్త్రం!

# ఇంటింటి ప్రచారం..

తిరుపతి : ఒక వైపు అక్రమంగా అరెస్టు చేసిన తమ అధినేత చంద్రబాబును విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేస్తుండగా.. మరోవైపు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో బాబు ప్రతిష్టను తగ్గించే కార్యక్రమం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. చంద్రబాబు అరెస్టుకు కారణమైన స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ గురించి కుప్పం నియోజకవర్గంలోని ప్రజలకు వివరించే కార్యక్రమానికి వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టను న్నది. మొత్తం వ్యవహారంపై సిఐడి విచారణ నివేదిక సారాంశాన్ని కుప్పం ప్రజలకు తెలియచేయడం ద్వారా చంద్రబాబు పరపతి ని తగ్గించాలనే ఆలోచన ఉన్నట్టు తెలుస్తోంది. 1989 ఎన్నికల నుంచి వరుసగా ఏడుసార్లు గెలవడం ద్వారా చంద్రబాబు కుప్పం నియోజక వర్గాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోట గా మార్చిన విషయం తెలిసిందే. చంద్రబాబు ప్రచారానికే కాదు, నామినేషన్ వేయడానికి కూడా రాకపోయినా ఆయన్ని గెలిపించడం ఒకావిధంగా కుప్పం ప్రజలకు అలవాటుగా మారిందని రాజకీయ పక్షాలలో నానుడిగా మారింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చంద్రబాబు కు చిరకాల రాజకీయ ప్రత్యర్థి అయిన పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ నేత గా , ప్రస్తుతం వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతగా కుప్పం లో ఆధిపత్యం కోసం యత్నిస్తూనే ఉన్న విషయం కూడా అందరికీ తెలిసిందే. ఆ క్రమంలోనే 2014, 2019 వరుస ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి ఓట్ల శాతం పెంచుకుంటూ వచ్చి నాలుగేళ్లలో అన్ని స్థానిక ఎన్నికల్లో పట్టు బిగించారు. 2024 ఎన్నికల్లో చంద్ర బాబు ను ఓడించి తీరుతామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పలు రకాల అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపదికన కొనసాగిస్తూ మరోవైపు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి కానున్న నియోజకవర్గ పార్టీ ఇన్ ఛార్జ్ గా ఉన్న ఎం ఎల్ సి భరత్ ను బలపరిచేందుకు అన్నిరకాల రాజకీయ వ్యూహాలన్నీ అమలు చేయిస్తున్నారు. కుప్పం ప్రాంత చిరకాల స్వప్నం అయిన కుప్పం బ్రాంచి కాలువ ను త్వరలో ప్రారంభింపచేయడానికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్కిల్ డెవలప్ మెంట్ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి కి పాల్పడ్డారనే ఆరోపణలతో చంద్రబాబు ను సి ఐ డి అధికారులు ఈనెల రెండోవారంలో అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు తరలించడం తో న్యాయ విచారణ కొనసాగుతోంది. రాజకీయ పరమైన కక్షలతో వై ఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తమ అధినేత చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేశారని విమర్శిస్తూ వారిని విడుదల చేయాలనే డిమాండ్ తో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. చంద్రబాబు అరెస్టు ను తప్పు పట్టిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పొత్తు తోనే పోటీ చేస్తామని ప్రకటించారు. దాంతో ఆ పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ న్యాయ పోరాటం చేస్తూనే, ఇతర పార్టీల మద్దతును కూడగట్టడం తో పాటు స్కిల్ డెవలప్ మెంట్ లో అసలు ఎటువంటి అక్రమాలు జరగలేదని ప్రజలకు తెలియచేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇక అధికార వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చట్టం తన పని తాను చేసుకుపోతుందని అంటూనే చంద్రబాబు అవినీతి కి పాల్పడ్డారని అసెంబ్లీ నుంచి అన్ని రకాల సామాజిక మధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు.

(మిగతా 5లో..)

# ఈసారి ఎన్నికల్లో హంగ్ తప్పదా..?

- వై ఎస్ ఆర్ సి పీ గత ఎన్నికల్లో 15 వేల మెజారిటీతో గెలుపొందిన సీట్లు 72...
- వై సి పి కి ఓటు బ్యాంక్ గా ఉన్న క్రైస్తవులు, ముస్లిం లు ఈసారి దూరమయ్యేనా?
- ప్రభుత్వ ఉద్యోగుల్లో నిరాసక్తత వై సి పి కి ప్రతికూలంగా తయారయ్యిందా?
- పార్స్ ఆధ్వర్యంలో వస్తున్న నూతన రాజకీయ పార్టీ వైపు ఈ ఓటు బ్యాంక్ చూపు...


(వివరాలు 5లో..)

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో నారా లోకేష్ భేటీ

## చంద్రబాబు అరెస్ట్ పై వివరాలు అందజేత..



న్యూ ఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భేటీ అయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు విషయాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. జగన్ పాలన, ప్రతిపక్షాల అణచివేత అంశాలను రాష్ట్రపతికి వివరించారు. ఎపిలో ప్రజాస్వామం ఎక్కడ కనిపిచడం లేదని పేర్కొన్నారు.. విపక్షాలను తప్పుడు కేసులలో ఇరికించి జైలుకు పంపుతున్నారంటూ ఆధారాలను రాష్ట్రపతికి అందజేశారు.. రాష్ట్రపతిని కలిసిన నారా లోకేష్ బృందంలో టిడిపి ఎంపీలు కేశినేని నాని, గల్లా జయదేవ్, రామ్మోహన్ నాయుడు, కనకమేడల రవీంద్రకుమార్ ఉన్నారు.



## చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా

అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిష న్లపై విచారణ వాయిదా పడింది. రెండు పిటిషన్లపై విచారణను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఏసీబీ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి వెల్లడించారు..బెయిల్ పిటిషన్‌పై ఇవాళ వాదనలు వినాలని చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోరగా.. ఇవాళే వాదనలు విని ఉత్తర్వులు ఇవ్వడం కష్టమని జడ్జి అభిప్రాయపడ్డారు. రేపటి నుంచి తాను సెలవుపై వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం రెగ్యులర్ కోర్టులో వాదనలు వినిపించాలని జడ్జి సూచించారు. విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ఈరోజు సెలవులో ఉండటంతో ఇన్‌ఛార్జ్‌గా మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి వ్యవహరించారు..

# 175కి 175 వైనాట్..: జగన్

**ఇప్పటివరకూ మనం చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు.. రాబోయే కాలం మరో ఎత్తు**

**వచ్చే 6 నెలలు ఎలా పనిచేస్తామన్నది చాలా ముఖ్యం**

**మనం గేర్ మార్చాల్సిన అవసరం వచ్చింది**

**పార్టీ నేతలకు సీఎం జగన్ దిశా నిర్దేశం**




తాడేపల్లి : వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లు గెలవాలనే లక్ష్యంతో పని చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి పార్టీ నేతలకు సూచించారు. 175కి 75 సీట్లు గెలవడం అసాధ్యం ఏమీ కాదని, కచ్చితంగా గెలుస్తామనే ధీమా వ్యక్తం చేశారు సీఎం జగన్. ఈరోజు(మంగళవారం) తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలతో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు సీఎం జగన్. ఈ మేరకు పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. 'ఇప్పటివరకూ మనం చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు.. రాబోయే కాలం మరో ఎత్తు. వచ్చే 6 నెలలు ఎలా పనిచేస్తామన్నది చాలా ముఖ్యం. మనం గేర్ మార్చాల్సిన అవసరం వచ్చింది. మన పార్టీ, ప్రభుత్వం పట్ల సానుకూల స్పందన చూశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి. సూచించారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితులు ఉన్నాయి. ఒంటరిగా పోటీ చేయలేక ప్రతిపక్షాలు పొత్తులకు వెళ్తున్నాయి. మన పార్టీ, మన ప్రభుత్వం పట్ల సానుకూల అంశం చూశాం. ఇదే ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకేయాలి' అని సూచించారు సీఎం జగన్. 'అసెంబ్లీ నియోజకవర్గాల్లో విభేదాలు లేకుండా చూసుకోవాలి. మనమంతా ఒక కుటుంబంలోని సభ్యులమే. టికెట్లు ఇవ్వనంత మాత్రాన నిరాశ వద్దు. కొందరికి టికెట్లు ఇవ్వొచ్చు.. మరికొందరికి ఇవ్వకపోవచ్చు. మరో అవకాశం కల్పిస్తాం' అని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కో-ఆర్డినేటర్లు, పార్టీ రీజినల్ ఇంచార్జులు హాజరయ్యారు.

# బీజేపీకి బైబై..! మళ్లీ టీడీపీకి సైసై..!

## ఆ మాజీ ఎమ్మెల్యే రూట్ మార్చినట్టేనా..?




అమరావతి: చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నాయి. పార్టీ వేరయినా అక్కడ ఆ మాజీ ఎమ్మెల్యే ఓ అడుగు ముందుకేసి ఏకంగా పోస్ట్ కార్డు ఉద్యమమే చేపట్టారు. చంద్రబాబు అరెస్టు వెనక కేంద్రంలో బిజెపి హస్తముందని ఓవైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంటే... అక్కడ ఆ బీజేపీ నేత చంద్రబాబుకు సపోర్టుగా ఉద్యమం చేపట్టడం దేనికి సంకేతం? ఆయన కమలంపార్టీలోనే కొనసాగుతారా? టీడీపీలోకి వెళ్లే ఆలోచనతో ఉన్నారా? గోనుగుంట్ల సూర్య నారాయణ. ధర్మవరం టీడీపీ మాజీ ఎమ్మెల్యే. ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. 2014లో టీడీపీనుంచి గెలిచిన గోనుగుంట్ల.. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత బీజేపీలో చేరారు. ఇంత వరకు బాగానే ఉంది. ఓడిపో యారు.. బీజేపీలో చేరారు. కానీ చంద్రబాబు అరెస్టుతో మాజీ ఎమ్మెల్యే టీడీపీకి దగ్గరవుతున్నారా అన్న అనుమానాలొస్తున్నాయి అందరికీ.

(మిగతా 5లో..)

bahujan bazaar

**బహుజన బజార్**

www,bahujanbajaar.in

bahujan bazaar



మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మీబాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికీ కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజనవాదం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికీ తెలుసు.

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు ఆర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

**లాభాలు**

బహుజన బజార్‌లో పుస్తకాలు కొనండి, చదవండి, చదివించండి. హాస్టల్ పిల్లలకు బహుమతిగా ఇవ్వండి

ఉచితం: రూ.1000/- తో సభ్యత్వం తీసుకున్న వారికి సంవత్సర కాలంలో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ.500/- లకు పైన కొనుగోలు చేసే పుస్తకాలపై రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన IRS-vrs
చైర్మన్, స్నేహ గ్రూప్

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కాణిపాకం నుంచి తిరుమలకు పాదయాత్ర






తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 26 (ప్రజాపాలన న్యూస్): కాణిపాకం నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న యువగళం టీం సభ్యుడు బొల్లినేని యల్లప్ప ని కలిసి అభినందిస్తూ సంఘీభావంగా పాకాల మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రెడ్డి ప్రసాద్,మోహనకృష్ణ,వినోద్ కుమార్,,ప్రవీణ్ కుమార్,చరణ్,ఈశ్వర్ ప్రసాద్,విష్ణు,జగదీష్ కాళినడకలో పాల్గొని మద్దతు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ జాతీయ సేవా పథకం వాలంటీర్లకు 2 ఎన్ఎస్ఎస్ జాతీయ స్థాయి ఉత్తమ సేవా పురస్కారాలు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ వారు నిన్న ప్రకటించిన జాతీయ స్థాయి ఉత్తమ సేవా పురస్కారాలలో ఆంధ్రప్రదేశ్ జాతీయ సేవా పథకం తరుపున ఇద్దరు వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ జాతీయ స్థాయి వాలంటీర్ అవార్డుకు ఎంపిక అయినట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జాతీయ సేవా పథకం అధికారి డా. పి.అశోక్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర జాతీయ సేవా పథకం క్రింద వివిధ సేవా కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు 2021-22 సంవత్సరానికి కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ వారు ఆంధ్ర ప్రదేశ్ ను 2 పథకాలకు ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విభాగం లో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా , విక్రమసింహపురి యూనివర్సిటీ అనుబంధ కళాశాల ఐన జగన్స్ డిగ్రీ మరియు పి.జి కాలేజీ కి చెందిన పెల్లకూరు సాత్విక అలాగే అనంతపురము జిల్లా, శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ కు చెందిన కురుబ జయమారుతీ లు ఉత్తమ వాలంటీర్ అవార్డు కు ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ సెప్టెంబర్ 29, 2023 న ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ లో, దర్బారు హాల్ లో కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ వారు ఏర్పాటు చేసే 2021-22 సంవత్సరానికి జాతీయ సేవా పథకం అవార్డుల పంపిణి కార్యక్రమం లో భారతదేశ రాష్ట్రపతి శ్రీమతి. ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా వీరిద్దరు 1,00,000/- నగదు, సిల్వర్ మెడల్ , సర్టిఫికెట్ అందుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా. పి.అశోక్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర జాతీయ సేవా పథకంకు కేంద్ర ప్రభుత్వం తరుపున ప్రతి సంవత్సరం అవార్డులు వస్తున్నాయని ఇది చాలా శుభపరిణామం అని పేర్కొన్నారు . రాష్ట్ర సచివాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామల రావు , రాష్ట్ర జాతీయ సేవా పథకం అధికారి డా. పి.అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓ వ్యక్తి ప్రాణం నిలిపేందుకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవ

**ఏకంగా హెలీకాప్టర్ ద్వారా గుండె తరలింపు**
**గుంటూరు నుండి తిరుపతికి చేరిన 'గుండె'**
**స్పెషాలిటీ ఆసుపత్రిలో కొనసాగుతున్న హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ శస్త్ర చికిత్స**




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పద్మావతి మల్టీ ఒక ప్రాణం నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంత దూరమైనా వెళ్తారని మరోసారి నిరూపించారు. తిరుపతిలో గుండె మార్పిడి అవసరమైన వ్యక్తి కోసం గుంటూరు నుండి ఏకంగా ప్రత్యేక హెలీకాప్టర్ ద్వారా గుండె తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. రోడ్డు మార్గం ద్వారా తరలించేసరికి విలువైన సమయం వృథా అవుతుందని ఆఘమేఘాల మీద హెలీకాప్టర్ ను రప్పించి, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి శస్త్ర చికిత్సకు మార్గం సుగమం చేశారు. గుంటూరులో ప్రమాద వశాత్తూ బ్రెయిన్ డెడ్ అయిన 18 ఏళ్ల కట్టా కృష్ణ అనే యువకుడి అవయవాలు దానం చేసేందుకు అతని కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. అతని గుండె మార్పిడి చేసి తిరుపతికి చెందిన 33 ఏళ్ల వ్యక్తిని బతికించేందుకు సీఎం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం తిరుపతిలోని పద్మావతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స కొనసాగుతోంది.

# ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలి**
**ప్రభుత్వ బంజరు భూములు పేదలకు పంపిణీ జరగాలి**
**వ్యవసాయ రంగాలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు**
**ప్రకృతి సంపదను దోచుకుంటున్న నేతలు**
**కేంద్రంలో నియంతృత్వ పాలన.. రాష్ట్రంలో దొంగల రాజ్యం**



బాపట్ల జిల్లా ప్రజపాలన 26 : భూమి కోసం భుక్తి కోసం అంటరానితనానికి వెట్టిచాకిరికి వ్యతిరేఖంగా సమరశీల పోరాటాలకు వ్యవసాయ కూలీలు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు నిచ్చారు. వ్యవవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రామకృష్ణ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలో మిగిలి ఉన్న ప్రభుత్వ బంజరు భూములను భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 90 ఏళ్లగా భూమి కోసం భుక్తి కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో అనేక పోరాటాలు చేసి వేల ఎకరాలను పేదలకు పంపిణీ చేయించటంలో వేలాది మంది నాయకులు అసువులు బాసారాని తెలిపారు. నేటికి గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగుతున్నాయన్నారు. వీటి విముక్తి కోసం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల వల్ల సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. అయినప్పటికి దళితులు గిరిజనులు గ్రామాల్లో వ్యవసాయ పనులు చేసి ఆహార ఉత్పత్తులను అందిస్తున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లలో ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేయకపోగా ఉన్న వాటిని కార్పొరేట్ శక్తులను దారాదత్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. నరేంద్ర మోదీకి సోషలిజం లౌకికవాదంపై నమ్మకం లేదన్నారు. మతతత్వాన్ని రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు బీజేపీ ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల ముందు విదేశాల్లో దాగి ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి పేదల అకౌంట్లోకి జమ చేస్తానన్న హామీ ఎమైందని ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు చేశారా అని ప్రశ్నించారు. దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇప్పటికే దేశం అప్పుల ఊబిల్లో కూరుకుపోయిందన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్‌తో పాటు నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క నూతన వ్యవసాయ చట్టాలు తీసుకురావటం ఉన్న కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. లౌకికవాదుల ప్రజాతంత్ర శక్తులు, కమ్యునిస్టులు ఎకం కావాలన్నారు. ఇప్పటికే దేశంలో 28 రాజకీయ పార్టీలు ఒక వేదిక మీదకు వచ్చి ఇండియా పేరుతో పోరాటానికి సిద్ధం కావటం శుభపరిణామం అన్నారు. మరో పక్క రాష్ట్రంలో దొంగల రాజ్యం నడస్తుందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రశ్నించే గొంతును నొక్కే విధంగా ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపటాన్ని తీవ్రంగా ఖండిరచారు. ప్రజాస్వామ్యంలో ఎవరి అభిప్రాయాలను వారు స్వేచ్ఛగా చెప్పుకునే హక్కు ఉందన్నారు. అందరూ ముఖ్యమంత్రి చెప్పిన దానికి తన ఊపుతూ ఎందుకు వెళ్లాలని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దోచుకుంటూ వేల కోట్ల రూపాయలు అప్పులు చేస్తున్నారన్నారు. సంక్షేమం పేరుతో అనర్హులకు కూడా ప్రభుత్వ పథకాలను వర్తింపజేయటం సరైంది కాదన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాల్సిందేనని తెలిపారు. నవరత్నాలు మాత్రమే అమలు చేస్తాం బటన్ నొక్కుతాం అంటూ ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటే ప్రస్తుతం మన రాష్ట్రం కంటే జనభా తక్కువ ఉన్నా ఆదాయం కంటే ఎక్కువ ఉందని తెలిపారు. దీనికి కారణం ముఖ్యమంత్రి చేతకాని తనాననికి నిదర్శనం అన్నారు. రాష్ట్రానికి రాజధాని ఎక్కడ అనేది కూడా తెలియని అయోమయ స్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందని ఆవేధన వ్యక్తం చేశారు. ఐటీ సెక్టార్ నిరీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న పకృతి సంపద ఇసుక, గ్రానెట్స్‌తో పాటు సహజ వనరులు కూడా నిలువున దోచుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై అన్నీ రాజకీయ పార్టీలు ఒక వేదిక మీదకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీకేయంయూ జాతీయ ఉపాధ్యక్షులు రామమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కార్యదర్శి ఆవుల శేఖర్, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేస్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్, చేతి వృత్తి దారులు సమైఖ్య కార్యదర్శి రామాజంనేయులు, సీపీఎం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బాల మల్లేష్, డిహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కరవాది సుబ్బారావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, ప్రజా నాట్యమండలి కార్యదర్శి పెంచలయ్య, ఆర్.రామకృష్ణ, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జమ్మిలయ్య, వ్యవసాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.వెంకట్రావు, ఆహ్వాన సంఘం అధ్యక్ష కార్యదర్శులు జెబీ శ్రీధర్, తన్నీరు సింగరకొండ తదితరులు పాల్గొన్నారు. తొలుత వ్యవసాయ కార్మిక సంఘ ఉద్యమంలో అసువులు బాసిన మృత వీరులకు నివాళులర్పించారు. సభ ప్రారంభోత్సవంలో ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లయ గేయాలు ప్రతినిధులను ఆకట్టుకున్నాయి.

# నాయిబ్రాహ్మణ రాజకీయ శిక్షణా తరగతులు



కాకినాడ, ప్రజాపాలన ప్రతినిధి : గైకోలుపాడు లోని కాకినాడ రూరల్ నాయిబ్రాహ్మణ కమ్యునిటి హాల్ నందు నాయిబ్రాహ్మణుల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాంస్కృతిక సంక్షేమ సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో "నాయిబ్రాహ్మణుల పాత్ర-సామాజిక బాధ్యత-రాజకీయ ప్రాధాన్యత" అను అంశంపై "రాజకీయ శిక్షణా తరగతులు" రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈసందర్భాన్ని పరస్కరంచుకొని నవసమాజ్ సంఘం కార్యదర్శి సుందరపల్లి గోపాలకృష్ణ పై అంశంపై ప్రారంబోపన్యాసిన్నూ మన నాయిబ్రాహ్మణులకు ఈవిధమైన రాజకీయ శిక్షణా తరగతులను ఉపయోగించుకొని రానున్న కాలంలో రాజకీయ ఔత్సాహికులైన యువత సామాజిక దృక్పథంతో ఆయా ప్రాంతాలో రాజకీయ నాయకులుగా ఎదుగుదలకు పయోగించకోగలరని మరియు రానున్న ఎన్నికల్లో పోటీ చెయ్యాలని అన్నారు. పైశిక్షణా తరగతులలో భాగంగా రాజకీయ పాఠ్యాంశాలను రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఉద్యోగుల అసోసియేట్ అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాసరావు సమాజంలో నాయిబ్రాహ్మణులపాత్ర నాయిబ్రాహ్మణ సామాజిక వర్గాలలోనూ ,ఇతర సామాజిక వర్గాలవారిలోనూ మన బాధ్యత ఎలావుండాలి మరియు బి.సి ,యస్. సి ,యస్.టి, మైనారిటీ మరియు అగ్రవర్ణ, అగ్ర కులాలతో ఎలా మేలగాలని, అంతేకాకుండా రాజకీయ ప్రాధాన్యత ఎలా సాధించాలని మూడు పాఠాలను బోధించారు. ఈకార్యక్రమానికి ఆం.ప్ర.నాయిబ్రాహ్మణ ఉద్యోగల సంఘం సమన్వయకర్త పాతూరి సత్యకృష్ణ అధ్యక్షత వహించారు. ఆయన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పూర్తి కాలం రాజకీయలలో రాణించాల నుకన్నవారు తప్పకుండా ఉద్యోగుల మరియు ఉద్యోగ సంఘాల సహకారం ఎంతైనా అవసరమని,ఈరకమైన రాజకీయ తరగతులను రాష్ట్ర నలుమూలలలో ఆర్గనైజ్ చేస్తామన్నారు . ఈకార్యక్రమంలో ఆం.ప్ర.రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా విజయవాడలో జరిగిన రాజకీయ శిక్షణా తరగతులకు మంచి స్పందన వచ్చింది. అదేతరహాలో ఈరోజు కాకినాడలో జరిగిన రాజకీయ శిక్షణా తరగతులకు కూడా మంచి స్పందన లో భాగంగా ఇటీవలే స్వచ్ఛంద ఉద్యోవిరమణ చేసిన పి.శివప్రసాద్ మాష్టారు హజరై స్వయంగా నేను కూడా రానున్న 2024 ఎన్నికల్లో విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ నుండి పోటీ చేస్తానికి నిర్ణయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్నుద్దేశించి సంఘం హాల్ గౌరవ సలహాదారు మాట్లాడుతూ యిలాంటి తరగతులు మన యావత్ సామాజిక వర్గం యొక్కరాజకీయ సుస్థిరతకు పునాది రాయిలాంటివని కొనియాడారు. ఈకార్యక్రమంలో పట్నాల శ్రీనివాసరావు, రాంమెహనరావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, కృషి, ప్రకాష్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో అభివృద్దే లక్ష్యం



నూజివీడు, సెప్టెంబర్ 26, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డైనమిక్ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కబుర్లతో కాలక్షేపం ఉండదని, అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగుతుందని నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు పట్టణంలోని ద్వారక ఎస్టేట్స్ లో మంగళవారం విలేకర్ల సమావేశంలో శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ నూజివీడులో కేంద్రీయ విద్యాలయంపై ఎంతోమంది ఎన్నో అవాకులు చవాకులు పేలారని, అయినా తాను పట్టించుకోలేదని, సీఎం జగన్ ప్రోత్సాహంతో కేంద్రీయ విద్యాలయం కోసం ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. చిన్న చిన్న అవాంతరాలు ఏర్పడితే వాటిని సకాలంలో సరిదిద్దామని, కేంద్రం నేడు నూజివీడుకు కేంద్రీయ విద్యాలయాన్ని నేరుగా మంజూరు చేయడం హర్షణీయమన్నారు. కేంద్రం చేసిన ఈ ప్రకటనతో విమర్శకుల నోళ్లకు తాళం పడ్డట్టేనన్నారు. తాను ఉన్నంతవరకు నూజివీడు అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముందుగా ఒకటి నుండి 5వ తరగతి వరకు తాత్కాలిక భవనాలలో కేంద్రీయ విద్యాలయం కొనసాగుతుందన్నారు. కేంద్రీయ విద్యాలయం కు సేకరించిన ఏడు ఎకరాల సువిశాలమైన భూమిలో సొంత భవనాలను నిర్మించుకొని, అక్కడకు వెళ్లడం జరుగుతుందన్నారు. మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నూజివీడుకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక వైజ్ఞానిక కళాశాల ప్రతిభగల పేద విద్యార్థుల కోసం ట్రిపుల్ ఐటి, సురక్షిత తాగునీటికి కృష్ణా జలాలు, నూజివీడుకు బైపాస్, మామిడి పరిశోధనా కేంద్రం, మ్యాంగో హబ్, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ ఎం ఆర్ అప్పారావు కాలనీ, అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు చెప్పారు. తమ పూర్వీకులు విద్యా వ్యాప్తి కోసం అందించిన పీజీ సెంటర్ ఇక్కడ నుండి తరలి వెళ్ళిపోతుందని, జిల్లా పునర్విభజనలో భాగంగా డీఎస్పీ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం వంటివి తరలి వెళ్ళిపోతున్నాయంటూ పని లేని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేసి రోడ్లపై అరుపులు కేకలు వేసినట్లు చెప్పారు. వాటన్నింటినీ ఖాతరు చేయకుండా నూజివీడు అభివృద్ధి లక్ష్యంగా తాను కృషి చేసినట్లు వివరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు నేటి ఏపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూజివీడు అభివృద్ధి కోసం తండ్రిని మించి సహాయ సహకారాలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, వైసీపీ నాయకులు శీలం రాము, పి. చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఇరువైపులా చెట్లు నాటుతున్న సర్పంచ్

**చెట్లని పెంచండి, భావితరాన్ని కాపాడండి**

**చెత్త రహిత గ్రామాలకు తీర్చిదిద్దుతాం: సర్పంచ్ వరదమ్మ**



ఎస్ఆర్ పురం ప్రజాపాలన ప్రతినిధి: ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు గ్రామంలో సర్పంచ్ వరదమ్మ ఆధ్వర్యంలో చెట్లు రోడ్డుకి ఇరువైపులా నాటి నాటారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త రహిత గ్రామాలు ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. వ్యర్థాలను నిర్లక్ష్యంగా వీధుల్లో వేయడం నేరమని ప్రభుత్వం అందించిన తడి ,పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు ప్రజలు అందించాలని పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మరుగు దొడ్డులను తప్పనిసరిగా వాడాలని అన్నారు. అదేవిధంగా మురుగునీరు, వరద నీరు , నిలవకుండా చూసుకోవాలి మరియు ఇంటి పరిసరాల్లో శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బాబు పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న, నాయకులు జనార్ధన్ వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మనీ ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్ భాష ,నోమేశ్వరి ,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ గ్రామ పెద్దలు నారాయణస్వామి శివలింగం తులసమణి సుబ్రహ్మణ్యం రవి తదితరులు పాల్గొన్నారు.

## 170 స్థానాలు టిడిపి గెలుచుకుంటుంది



నూజివీడు, సెప్టెంబర్ 26, ప్రజాపాలన ప్రతినిధి: రానున్న సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 170 స్థానాలను భారీ మెజారిటీతో సాధించుకుంటుందని ఏలూరు మాజీ ఎంపి మాగంటి బాబు అన్నారు. నూజివీడు నియోజకవర్గ పర్యటనలో భాగంగా వచ్చిన ఆయన మంగళవారం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దోపిడీ చేస్తున్న జగన్ పాలన అంతమందుతుందన్నారు. ఒకే ఒక్క ఛాన్స్ పేరిట ప్రజలను మోసగించి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన జగన్ రానున్న ఎన్నికలలో ఇంటికి పరిమితం కానున్నట్లు చెప్పారు. టిడిపి నేతలు కార్యకర్తలు, అభిమానులు మంచితనానికి మారుపేరుగా కొనసాగుతున్నట్లు చెప్పారు. జగన్ అరాచకాలు, దోపిడీ పెచ్చుమీరితే టిడిపి సైనికుల సత్తా ఏమిటో చూపిస్తారని హెచ్చరించారు. పోలీసు వ్యవస్థలోని కొందరిని వలయంలా చేర్చి అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయించటం దారుణం అన్నారు. అవినీతి ఎరుగని నాయకునిగా జాతీయస్థాయిలో అన్ని పార్టీల నుండి గుర్తింపు పొందిన నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు ను ఏ ఒక్కరూ హర్షించరని అన్నారు. ఎన్ని కేసులు పెట్టి అరెస్టులు చేసినా తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా త్వరలోనే విడుదలవుతారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో టిడిపి అధికారం చేపట్టడం ఖాయమని అభిమానుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. స్వర్గీయ ఎన్ టి రామారావు చిత్రపటానికి పూలమాలవేసి మాగంటి బాబు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజా, టిడిపి నాయకులు యనమదల సత్యనారాయణ, నూతక్కి వేణుగోపాలరావు, టిడిపి న్యూజివీడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, టిడిపి కిసాన్ మోర్చా నేత వెంకటరెడ్డి, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## బాబుతో నేను అనే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంస్కృతిక విభాగ కార్యదర్శి ముని చంద్రారెడ్డి

నెల్లూరుప్రజాపాలన ప్రతినిధి: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కేంద్రంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుతో నేను అనే కార్యక్రమం 15వ రోజు భాగంగా రాష్ట్ర సంస్కృతిక సంస్కృతి విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి పాల్గొని నిరసన తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని ఎఫ్ ఐ ఆర్ లో పేరు లేకుండా ఒక ప్రతిపక్ష నేత 14 సంవత్సరాలు సీఎంగా మరియు 45 సంవత్సరాలు రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిని అరెస్ట్ చేయడం చాలా బాధాకరమని అన్నారు. త్వరలోనే కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారు. జరగబోవు ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకి ప్రజలు మద్దతు పలికి పట్టం కడతారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్ద దింపుతారు అని అన్నారు. జరగబోవు ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం మండల పార్టీ అధ్యక్షులు కామసాని లోకనాథరెడ్డి ,రాష్ట్ర రైతు అధ్యక్షులు మనోహర్ నాయుడు ,క్లస్టర్ ఇంచార్జ్ కోనేరు రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కుమార్ ,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు అసౌకర్యం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలి:చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్

చీరాల, సెప్టెంబర్ 26, ప్రజాపాలన : ప్రజలకు అసౌకర్యం లేకుండా ఉండేలా, విద్యుత్ సరఫరాను నిరంతరం అందించేందుకు, ప్రణాళిక బద్ధంగా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి విద్యుత్ శాఖ అధికారులను కోరారు. చీరాల మునిసిపల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో,చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, చీరాల నియోజక వర్గ పరిధిలోని, ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్.ఇ.సత్యనారాయణ, ము నిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, మునిసి పల్ డి.ఇ.పి.ఏసయ్య, ఇ.ఇ. కె.జాని థామస్, చీరాల ఏ.డి. శ్రీనివాసులు, వేటపాలెం ఏ.డి. శ్రీనివాసరావు, ఏ.ఇ.లు, ముని సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# 13వ రోజు సామూహిక రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి

**చంద్రన్న కోసం రోడ్డెక్కిన చంద్రగిరి నియోజకవర్గం మహిళలు...**

**అక్రమ అరెస్టులు టిడిపిని భయపెట్టలేవు : పులివర్తి సుధా రెడ్డి**



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, సెప్టెంబర్26 (ప్రజాపాలన న్యూస్): టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును, రిమాండ్ పొడిగింపును తప్పువట్టారు. చంద్రగిరి నియోజకవర్గ మహిళా మణులు. చంద్రబాబు విషయంలో జగన్ సర్కార్ చేస్తున్న కుట్రపూరిత రాజకీయాలను ఖండించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని వైసిపి ప్రభుత్వం అపహాస్యం పాలు చేసిందని ఆరోపిస్తూ..,చంద్రగిరి నియోజకవర్గంలో మహిళాలోకం కదం తొక్కింది. తెలుగు మహిళల పై పోలీసులు వ్యవహరించిన తీరును తప్పు పట్టారు. మహిళలంటే జగన్ సర్కారుకు గౌరవం లేదా అంటూ నిలదీసిన నారీ లోకం. చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకపోయినా, స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేయించి ఆయనను ఇబ్బంది పెట్టడం జగన్ సర్కారుకు తగునా అంటూ ప్రశ్నించారు. అసలు బాబు ఏమి తప్పు చేశారో చెప్పకుండానే ఆయన మానసికంగా ఇబ్బందులు గురి చేయడం వైసిపి కక్ష పూరిత రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడు చేసిన మంచి పనులను ప్రపంచమంతా ప్రశంసిస్తుంటే ఓర్వలేని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును హింసకు గురిచేసి రాక్షస ఆనందం పొందుతున్నారని, ఇది సీఎం జగన్ కు తగదని, ఇకనైనా చంద్రబాబు అక్రమ అరెస్టు విషయంలో వెనుక తగ్గాలనీ.. ప్రతీకార రాజకీయాలతో తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీయొద్దని, ప్రజాస్వామ్య విలువల్ని కాపాడాలని చంద్రగిరి మహిళలు హితవుపలికారు. తమ అభిమాన నేత చంద్రబాబు విడుదల అయ్యేంతవరకు నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని చంద్రగిరి నియోజకవర్గ మహిళలు తెలిపారు.

తెలుగు మహిళల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషం... కాశిపెంట్ల వద్ద నిరసనలు తెలుపుతున్న గ్రామస్తులకు చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి సంఘీభావం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డట్టు సాక్షులు అసలే లేవని,అయినా అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు .స్కిల్ డెవలప్మెంట్ పథకానికి సంబంధించిన వాస్తవ లెక్కలు తాము సమర్పిస్తామంటూ అందులో పాల్గొన్న సంస్థలు పదేపదే చెబుతూ ఉన్న వారిని ప్రభుత్వం గానీ, ఏసీబీ గానీ, సిఐడి గాని పరిగణలోకి తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పెద్దాయనను బాధ పెట్టడమే వైసిపి లక్ష్యమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దాయనను ఇబ్బంది పెట్టి, తద్వారా క్యాడర్ని భయాందోళనలకు గురి చేయాలనుకోవడం వైసిపి ఆలోచనగా ఉన్నట్లు ఆమె అన్నారు. టిడిపి శ్రేణులు ఇలాంటి తాటాకు చప్పులకు బెదిరే వారు కాదని,ఎంత భయపెడితే అంత రెట్టించిన కసితో ముందుకు సాగుతారని ధీమా వ్యక్తం చేశారు .జగన్ సైకోయిజానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

## నన్ను ఓడించినా... ముద్రబోయిన ను గెలిపించండి: మాగంటి బాబు



నూజివీడు, సెప్టెంబర్ 26, ప్రజాపాలన ప్రతినిధి: ఎంపి గా తనను ఓడించిన బాధ ఉండదని, ఎమ్మెల్యేగా ముద్రబోయిన వెంకటేశ్వరరావును తప్పనిసరిగా గెలిపించాలని ఏలూరు మాజీ ఎంపి మాగంటి బాబు అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నూజివీడు మండలం బత్తులవారి గూడెం గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ముసునూరు రాజా ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలు మంగళవారం ఆరవ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరానికి చేరుకొని మాగంటి బాబు సంఘీభావం తెలుపుతూ, నల్ల బెలూన్లను గాలిలో వదిలి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ కష్టాలలో ఉన్నదని, ఇలాంటి సమయంలో వర్గ విభేదాలను పక్కన పెట్టాలన్నారు. బిజెపికి వెళ్లిన నూతక్కి వేణు తిరిగి సొంత గూడైన తెలుగుదేశం పార్టీకి రావడం ఆహ్వానింపదగ్గ పరిణామంగా పేర్కొన్నారు. మరో సీనియర్ నేత కాపా శ్రీనివాసరావు, మరికొందరు నాయకులు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రెండుసార్లు నియోజకవర్గం నుండి ఓటమిపాలైనప్పటికీ ముద్రబోయిన వెంకటేశ్వరరావు క్రమశిక్షణ కలిగిన నాయకునిగా ఇక్కడే నివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలలో ఎంపి గా తనకు ఒక ఓటు, ఎమ్మెల్యేగా ముద్రబోయిన వెంకటేశ్వరరావుకు ఒక ఓటు వేయాలన్నారు. ముద్రబోయిన వెంకటేశ్వరరావుకు ఓటు వేస్తేనే తనకు కూడా ఓటు వేయాలన్నారు. తనను ఎంపి గా గెలిపించకపోయినా బాధ ఉండదని, రెండుసార్లు ఇక్కడే ఉండి ఓటమిపాలైన ముద్రబోయిన వెంకటేశ్వరరావు ను భారీ మెజారిటీతో గెలిపించుకోవడం మన అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఇందుకోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సైనికుల ఇప్పటినుండే కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి సిఎం జగన్మోహన్ రెడ్డి తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి లో ఎన్నడూ పగలు, ప్రతీకారాలు, కక్షలు వంటివి తనకు తెలియదన్నారు. జగన్ జైలులో ఉన్న నేపథ్యంలో, ప్రతిపక్ష నేతలను జైలుకు పంపాలనే లక్ష్యం సరికాదన్నారు. కాలమే అన్నింటికీ బలమైన సమాధానం చెబుతుందన్నారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసి జిత్తులు ప్రయోగించినా అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తుందని సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముసునూరు లక్ష్మీ కాంతం, టిడిపి నాయకులు నూతక్కి వేణు, యనమదల సత్యనారాయణ, వెంకటరెడ్డి, ఆరేపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాబుతో నేను అనే కార్యక్రమం పాల్గొన్న రాష్ట్ర సంస్కృతిక విభాగ కార్యదర్శి ముని చంద్రారెడ్డి



నెల్లూరు ప్రజాపాలన ప్రతినిధి: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కేంద్రంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుతో నేను అనే కార్యక్రమం 15వ రోజు భాగంగా రాష్ట్ర సంస్కృతిక సంస్కృతి విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి పాల్గొని నిరసన తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని ఎఫ్ ఐ ఆర్ లో పేరు లేకుండా ఒక ప్రతిపక్ష నేత 14 సంవత్సరాలు సీఎంగా మరియు 45 సంవత్సరాలు రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిని అరెస్ట్ చేయడం చాలా బాధాకరమని అన్నారు. త్వరలోనే కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారు. జరగబోవు ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకి ప్రజలు మద్దతు పలికి పట్టం కడతారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్ద దింపుతారు అని అన్నారు. జరగబోవు ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం మండల పార్టీ అధ్యక్షులు కామసాని లోకనాథరెడ్డి ,రాష్ట్ర రైతు అధ్యక్షులు మనోహర్ నాయుడు ,క్లస్టర్ ఇంచార్జ్ కోనేరు రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కుమార్ ,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

**పట్టించుకోని అధికారులు**

**డ్రైనేజీ కాలువలు ఆక్రమించుకోవడంతో**

**మురికి నీరు నడి వీధుల్లోనే పోస్తున్న వైనం**



నంద్యాల జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: జూపాడు బంగ్లా మండలం పరిధిలోని తంగడంచ గ్రామంలో మురికి కాలువలు ఆక్రమణకు గురి కావడంతో గత కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు ఆ గ్రామంలో ఉన్న పెద్దమ్మ గుడి వెనుక వైపు ఉన్న వీధిలో వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ వీధిలో నిల్వ ఉన్న వర్షపు నీరు మురికిగా మారడంతో ఆ నీటిని ఆ గ్రామంలోని కొంతమంది మహిళలు నీటిని నడిరోడ్డులో పోయడంతో ఆ నీరంతా ఇళ్లలోకి చేరడంతో దుర్వాసన రావడం వల్ల వృద్దులు పిల్లలు మహిళలు వ్యాధుల బారిన పడటం జరుగుతుంది. చిన్నపిల్లలు వృద్ధులు ఆ వీధిలో కి రావాలంటే ఇబ్బందికరంగా మారుతుంది. రానున్న వర్షాకాలంలో డ్రైనేజీ కాలువలు పూర్తిగా నిండిపోయి డ్రైనేజీ నీరు వీధుల మీదకు రావడం జరుగుతుంది. ఈ సమస్యపై ఆ గ్రామంలోని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఆక్రమణకు గురైన డ్రైనేజీ కాలువలను మరమ్మతులు చేయకపోవడంతో ఆ గ్రామంలోని ప్రజలు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు. పలు దఫాలుగా సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని గ్రామంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణకు గురైన డ్రైనేజీ కలవలను పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని వర్షం నీరు డ్రైనేజీ నీరు వీధుల మీదకు రాకుండా చేయాలని ఆ గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 27, సెప్టెంబరు 2023

# మహిళా కోటాతో బీసీ సీట్లకు ముప్పు!

ఎట్టకేలకు చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకొచ్చిన 108వ రాజ్యాంగ సవరణ బిల్లుని పార్లమెంటు ఆమోదించింది. బిల్లు చట్ట రూపం దాల్చింది. అయితే ఈ చట్టం 2026లో దేశవ్యాప్తంగా జరిగే పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తర్వాత అమల్లోకి రానున్నది. ఆ ప్రక్రియ జనాభా గణన తర్వాత ప్రారంభం కానున్నది. ఈ గణన 2024లో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా జరగనున్నది. లెక్కలు సేకరించినా దాని టాబ్యులేషన్‌కు మరో రెండేళ్లు పట్టనున్నది. అంటే 2028లోపు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రిజర్వేషన్లు అమల్లోకి వచ్చే అవకాశం లేదు. అందుకే దీన్ని కాంగ్రెస్ పార్టీ 'పోస్ట్ డేటెడ్ చెక్'తో పోల్చింది.అంతేగాదు ఈ బిల్లులో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పార్లమెంటులో సోనియా గాంధీ, బయట రాహుల్ గాంధీ డిమాండ్ చేసింద్రు. అయితే వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు అన్ని పార్టీలు మద్దతిచ్చినా ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ద్వందంగా నిరాకరించారు. ఈ పరిస్థితుల్లో అన్నీ సవ్యంగా సాగితే 2028లో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చే అవకాశమున్నది. ఈ రిజర్వేషన్ల వల్ల 'దొరల' స్థానంలో 'దొరసానులు' రావడం తప్ప బీసీ మహిళలకు ఎలాంటి మేలు జరగబోదు. మీదు మిక్కిలి అంతో ఇంతో పేరు ప్రఖ్యాతులున్న బీసీ పురుష ఎమ్మెల్యేల సీటు పోయే ప్రమాదమున్నది. ఈ విషయాల గురించి అవగాహన రావాలంటే కొంచెం చరిత్రలోకి వెళ్ళాలి. 1952 నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్/ ఆంధ్రప్రదేశ్/ తెలంగాణ అసెంబ్లీలకు కలిపి మొత్తం 15 సార్లు సాధారణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇందులో 1957, 1967, 1978, 1983, 1985, 1989, 1994, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతం నుంచి ఒక్కరంటే ఒక్క బీసీ మహిళ కూడా అసెంబ్లీలో అడుగుపెట్టలేదు. తెలంగాణ నియోజకవర్గాల నుంచి 1952 నుంచి 2018 మధ్య కాలంలో మొత్తం 1622 మంది శాసనసభ్యులు అసెంబ్లీలో అడుగు పెట్టింద్రు. ఇందులో 90 మంది మహిళలు కాగా అందులో కేవలం ఏడుగురు మాత్రమే బీసీ మహిళలున్నారు. ఇందులోనూ పద్మశాలి కులంలో పుట్టి మున్నూరుకాపు అతణ్ణి వివాహమాడిన కొండా సురేఖ 1999, 2004, 2009, 2014ల్లో విజేతగా నిలిచింది. అంటే ఏడింటిలో నాలుగుసార్లు ఆమె గెలిచిందని చెప్పవచ్చు. అంతకు ముందు 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా బాన్స్‌వాడ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున యాదవ సామాజిక వర్గానికి చెందిన సంగెం లక్ష్మీబాయమ్మ గెలుపొందింది. ఆమె బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసింది. ఆ తర్వాత 1962లో కమ్యూనిస్టు పార్టీ తరపున తెలంగాణ పోరాటయోధుడు కేవల్ కిషన్ భార్య ముదిరాజ్ కులానికి చెందిన ఆనందిబాయి మెదక్ నియోజకవర్గం నుంచి విజేతగా నిలిచింది. దొరలకు వ్యతిరేకంగా కొట్లాడినందుకు కేవల్ కిషన్‌ని హత్య చేసింద్రు. ఇట్లా హత్యకు గురైన ఆయన పేరిట ఇప్పటికీ నర్సాపూర్ దగ్గర ప్రజలు గుడికట్టి రోజూ పూజిస్తున్నారు. అట్లాగే 1972లో నల్లగొండ జిల్లా నకిరేకల్ నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన ముసపోత కమలమ్మ కాంగ్రెస్ పార్టీ తరపున అసెంబ్లీలో అడుగుపెట్టింది. ఈ ముగ్గురు మహిళలు ఒక్కొక్కసారి విజేతలుగా నిలిచారు. కొండా సురేఖ నాలుగుసార్లు గెలుపొందింది. ఇట్లా ఏడుసార్లు మొత్తం నలుగురు బీసీ మహిళలు తెలంగాణ నుంచి అసెంబ్లీలో అడుగుపెట్టారు.ఈ నలుగురు మహిళలు తప్ప ఇంతవరకు తెలంగాణ నుంచి ఏ ఒక్క బీసీ మహిళ కూడా అసెంబ్లీకి ఎన్నిక కాలేదు. ఇందులో ఉపఎన్నికలను పరిగణనలోకి తీసుకోలేదు. నిజామాబాద్ నుంచి ఒక ఉపఎన్నికలో ఆకుల లలిత ఒకసారి విజేతగా నిలిచింది. అదే సమయంలో ముస్లిం మహిళలు, పార్సి, క్రిస్టియన్ మహిళలు సైతం జనరల్ నియోజకవర్గాల నుంచి విజేతలుగా నిలిచారు. 1952, 1957 ఎన్నికల్లో మాసూమా బేగమ్, షాజహానా బేగమ్ కాంగ్రెస్ పార్టీ తరపున విజేతలుగా నిలిచారు. మాసూమా బేగమ్ మంత్రిగా కూడా పనిచేశారు. 1962లో రోడా మిస్త్రి జూబిలీహిల్స్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారు. 1989లో మేరి రవీంద్రనాథ్ సికింద్రాబాద్ నుంచి గెలుపొందారు. అట్లాగే ఒక్క 1983, 1994 మినహా మిగతా ప్రతి ఎన్నికల్లో కనీసం ఒక్క ఎస్సీ మహిళ అయినా అసెంబ్లీలో అడుగు పెట్టింది. 1985, 1994 ఎన్నికల్లో తెలంగాణ నుంచి కేవలం ఒకే ఒక్క మహిళ విజేతగా నిలిచింది. అత్యధికంగా 2009లో 16మంది మహిళలు గెలుపొందారు. ఇందులో మొత్తం 21సార్లు ఎస్సీ మహిళలు అసెంబ్లీలో తెలంగాణ నుంచి ఎన్నికయింద్రు. అట్లాగే పదిసార్లు ఎస్టీ మహిళలు విజేతలుగా నిలిచారు. అత్యధికంగా 1972, 2004 సార్వత్రిక ఎన్నికల్లో ముగ్గురేసి ఎస్సీ మహిళలు గెలుపొందారు. 1972లో మేడ్చల్ నుంచి సుమిత్రాబాయి, ఎల్లారెడ్డి నుంచి జె. ఈశ్వరీబాయి, నుస్తులాపూర్ నుంచి ప్రేమలతాదేవి గెలుపొందారు. 2004లో గజ్వెల్ నుంచి ఈశ్వరీబాయి కూతురు జె. గీతారెడ్డి, అసిఫాబాద్ నుంచి ఎ. శ్రీదేవి, పరకాల నుంచి బండారు శారారాణి విజేతలుగా నిలిచారు. అట్లాగే అత్యధికంగా ఆరుగురు ఎస్టీ మహిళలు 2009 అసెంబ్లీ ఎన్నికల్లో విజేతలుగా నిలిచారు. వీరిలో సుమన్ రాథోడ్ (ఖానాపూర్), సత్యవతి రాథోడ్ (డోర్నకల్), మాలోత్ కవిత (మహబూబాబాద్), ధనసరి అనసూయ (సీతక్క) (ములుగు), చంద్రావతి భానోత్ (వైరా), కుంజా సత్యవతి (భద్రాచలం)లు విజేతలుగా నిలిచారు. ఇట్లా ఏ లెక్కన చూసుకున్నా బీసీ మహిళల ప్రాతినిధ్యం కనిష్ఠంగా ఉన్నది. ఓబీసీ మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించక పోవడంతో వారి ప్రాతినిధ్యానికి శాశ్వతంగా దారులు మూసుకుపోయే ప్రమాదమున్నది. ఇప్పటికే స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం 18శాతానికి కుదించింది. దీని ద్వారా కొన్ని వేల మంది బీసీలు జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచులు కాకుండా పోయింద్రు.భవిష్యత్‌లో బలమైన ఓబీసీ నాయకులు సైతం అసెంబ్లీలో అడుగుపెట్టడం కష్టం కానున్నది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు అన్ని ఉమ్మడి జిల్లా హెడ్‌క్వార్టర్ నియోజకవర్గాల్లో ఓబీసీలు బలంగా ఉన్నారు. దానికి నిజామాబాద్‌లో ఇప్పటికే బిగాల గణేశ్ గుప్తా రూపంలో గండి పడింది. అట్లాగే ఏండ్లుగా బీసీల కంచుకోటగా ఉన్నటువంటి సికింద్రాబాద్ పార్లమెంటు స్థానం కిషన్‌రెడ్డి రూపంలో ఓసీలు కైవసం చేసుకున్నారు. ఇదే వరుసలో అనేక మంది బీసీల కోటలు కూలనున్నాయి. భవిష్యత్‌లో గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్ తదితరుల నియోజకవర్గాలు మహిళలకు రిజర్వయినట్లయితే వాళ్ళు చట్టసభలకు ఎన్నిక కావాలంటే పక్క నియోజకవర్గాలు వెతుక్కోవాల్సి ఉంటుంది. అట్లా వెతుక్కునే సందర్భంలో ఇప్పటివరకు స్థానికంగా ఉన్న బలం ఇతర ప్రాంతాల్లో ప్రదర్శించడం కష్టం. ఈ నిబంధన అన్ని కులాల వారికి వర్తించినా సమస్య మాత్రం బీసీలకే ఎదురవుతుంది. ఆధిపత్య కులాలకు చెందిన అభ్యర్థులు తమ ప్రస్తుత నియోజకవర్గంలో తమ మహిళా బంధువులను పోటీలోకి దింపి తాము పక్కన మరో చోట పోటీ చేయడానికి అవకాశమున్నది. గతంలో సీతా దయాకర్ రెడ్డి ఆమె భర్త దయాకర్ రెడ్డి, ఎన్.పద్మావతి రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు గెలుపొందారు. అదే పరిస్థితి బీసీలకుండదు.

# కేవలం అంగన్వాడీ కార్యకర్తలే దొంగలా..?

**ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్త ప్రతాప్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన సామాజిక కార్యకర్త రాజేంద్రన్...**

**ఈ లేఖలో ఆయన ప్రస్తావించిన అంశాలు:**

నేను ఈ కింది విషయం మీకు(చైర్మన్)చాలా కాలంగా (మీ వీడియోల్లో కామెంట్ రూపంలో) చెప్పదలిచాను, కానీ, విస్తృతంగా చెప్పవలసిన విషయం కాబట్టి వీలు కాలేదు. మీరు ఆయా అంగన్వాడీ సెంటర్లు తనిఖీ చేస్తున్నప్పుడు చేసిన వీడియోలు చాలా చూసాను. కొంతకాలం తర్వాత ఇక మానేశాను. కారణం – రొటీన్ కు భిన్నంగా ఏమీ లేకపోగాబీ కేవలం మీరు ఒక వర్గం మీదనే కత్తి ఝులిపిస్తున్న విధానం చూసి, "ఇది కేవలం మీ వ్యక్తిగత ప్రచారం కోసం కాక మరో ఫలితం ఏమీ లేదు'' అనే తీర్మానానికి వచ్చిన తర్వాత, మీ వీడియోలు చూడ్డం మానేశాను.

డైరెక్ట్ గా అసలు విషయానికొద్దాం:

అంగన్వాడీ కి ఆహారపదార్థాలు రెండు విధాలుగా సప్లై అవుతాయి.

ఒకటి – (కుక్కుడ్ ఫుడ్ రెడీమేడ్ ప్యాకేజ్డ్ ఫుడ్) గా వచ్చేవి కాగా

రెండవ రకం – ((కుక్కుడ్ ఫుడ్ టు బి కుక్కుడ్ గా చ్చేవి.

మొదటి రకంలో – రాగుల పిండి, జొన్న పిండి, అటుకులు, బెల్లం, ఖర్జూరం, చిక్కీలు లాంటివి కాగా

రెండవ రకంలో – గుడ్లు, బియ్యం, కందిపప్పు వగైరా ఉంటాయి. ఇది మీకు తెలుసు.

మొదటి రకమైన రెడీమేడ్ రెడీమేడ్ ప్యాకేజ్డ్ ఫుడ్ కు బడ్జెట్ లో నాలుగింట మూడొంతులు ఉండగా

రెండవ రకం కుకింగ్ మెటీరియల్ కొరకు నాల్గవ వంతు బడ్జెట్ మాత్రమే ఉ ంటుందేమో?!

మొదటి రకమైన రెడీమేడ్ రెడీమేడ్ ప్యాకేజ్డ్ ఫుడ్ సప్లై చేసేందుకు టెండర్లు పిలవబడి, "బడా పెట్టుబడిదార్ల" చేత కాంట్రాక్ట్ లు తీసుకోబడిబీ ఆ మెటీరియల్ సప్లై చేయబడుతూ ఉంటుంది.

ఇక్కడ నా ప్రశ్న ఏమంటే –

1. ఎప్పుడైనా మీరు ఆ రెడీమేడ్ ప్యాకేజ్డ్ ఫుడ్స్ ను తనిఖీ చేశారా?
2. ఆ సామగ్రి అంతా నాణ్యతా ప్రమాణాలకు, తూనికకు సరిపోతుందో లేదో చూసారా?
3. ఖర్జూరం ఎంత నాసిగా పురుగులు పట్టి ఉంటుందో గమనించారా?
4. బెల్లం ఎందుకు వెంటనే నీరుగారి పోతుందో పరిశీలించారా?
5. రాగుల పిండి ఎంత ముక్క/ మురుగు వాసన వస్తుందో ఒక్కసారైనా పరీక్ష చేశారా?

ఇవి కాక మరో ముఖమైన ప్రశ్న ఏమంటే –

6. అది ఎంతటి తీవ్రమైన కేసు అయినాబీ ఫిర్యాదు అందనిది కేసు కట్టదు పోలీస్ శాఖ కూడా. అలాంటిది మీరు అలుపెరగకుండా తనిఖీలు చేస్తున్న అంగన్వాడీ కేంద్రాలపై ఆ ప్రాంతీయ ప్రజల నుండి ఎన్ని ఫిర్యాదులు అందినవో చెప్పగలరా?

ఇవీ ముఖ్యమైన నా ప్రశ్నలు.

ఎప్పుడూ కూడా మీరు ఆయా అంగన్వాడీ సెంటర్ లను సందర్శించినపుడు ఈ రెడీ మేడ్ ప్యాకేజ్డ ఫుడ్ ను తనిఖీ చేసినట్టు నేను ఎప్పుడూ గమనించలేదు. సరే,



ఆయా ప్యాకెట్స ను మీకు మీరుగా చించి నాణ్యతను పరిశీలించలేక పోవచ్చు. అలా చేయుటకు కొన్ని ఆపరేషనల్ ఇబ్బందులు ఉండొచ్చు.

అయితే... ఆయా మెటీరియల్ సప్లై చేస్తున్న మ్యానుఫ్యాక్చరింగ్/ ప్రిపేరింగ్/ మేకింగ్ యూనిట్స్ పై / ఫ్యాక్టరీల పై "మెరుపు దాడి" చేసి ఎప్పుడైనా తనిఖీ చేశారా?కచ్చితంగా చేసి ఉండరు. అలా చేసి ఉంటే ఆ వీడియోలు కూడా వచ్చి ఉండేయి కదా?!

ఎందుకంటే – మీ దృష్టి ఎప్పుడూ "ముంజలు తిన్న వాని మీద కన్నాబీ మోరలు తిన్న వాని మీదనే ఉంటాయి" గనుక.

నేను ఇక్కడ అవినీతిని సమర్థించుట లేదు. అవినీతి ఎక్కడున్నా అవినీతే – అది "పెద్దవాడు" చేసినా, "పేదవాడు" చేసినా! మరి ''పెద్దవాడిని'' ఎందుకు వదిలేస్తున్నారు మీరు?

"అవినీతి పేదవాడు మాత్రమే చేస్తాడు" అని అనాదిగా దోపిడీదారులు ప్రచారం చేస్తున్న/ పాతుకుపోయిన ఓ కుత్సిత కుహనా అభిప్రాయాన్ని బలపరచాలని మీ ఉద్దేశ్యం అయి ఉండాలి?

పైగా – మీరు చేసే పనేదో మీరు ఆఫ్ కెమెరా ప్రొసీడింగ్స్ లో చేయకుండాబీ మీరు ఎక్కడ తనిఖీ చేసినా అక్కడున్న సిబ్బందిని "కెమెరా ముఖంగా" చాలా పరుష పదజాలంతో వారి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తూ ఉంటారు. వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా తీవ్ర హెచ్చరికలు చేసస్తూ ఉంటారు. ఆ వీడియోలను బాహ్య ప్రపంచానికి విడుదల చేస్తున్నారు. దీనివల్ల ఆయా కార్యకర్తల టీచర్ల ప్రతిష్ట ఘోరంగా దెబ్బ తింటుంది. ఇంకా నయం. వారు "చిన్న వాళ్ళు'' కాబట్టి ఎవరూ మీ మీద ఇంతవరకు పరువు నష్టం దావా వేసినట్టు లేదు. అదే మీరు – కాంట్రాక్టర్స్ పై దాడి చేస్తే ఆ పని ఎప్పుడో జరిగి ఉండేది.

మీకు ఎవరో ఏదో రాశారని చెబుతూ... ఆ లేఖను చదువుతూ దానిపై కూడా చాలా రీసెంట్ గా వీడియో చేసి, చాలా బాధపడ్డారు. (మీకు ఎంత బాధ కలిగిందో తెలియదు గానీ), మిమ్మల్ని మీరు శాపనార్థాలు కూడా పెట్టుకొన్నారు. మరి – చిన్న చిన్న వేతన జీవుల్ని నేరస్తులుగా సృష్టిస్తూ ఉంటే వారు ప్రతి నిత్యం ఎంత బాధపడుతూ ఉంటారు? వారి కుటుంబాలు ఎంత వేదన చెందుతాయి?

వాస్తవానికి – అంగన్వాడీ సెంటర్ ల లో సప్లై చేసే మెటీరియల్ ను ఆయా లబ్ధిదార్లకు ఇచ్చే విషయంలో ఇప్పటికే చాలా మానిటరింగ్ సిస్టం డెవలప్ చేశారు. మెటీరియల్ దుర్వినియోగం కాకుండా అనేక చెక్స్ బ్యాలెన్సస్ రికార్డ్స్ రూపంలో డెవలప్ చేసి, క్రమబద్ధం చేస్తూ ఉన్నారు – ఆయా శ్రేణుల్లో ఉన్న సంబంధిత అధికార్లు ఏవరైతే రెడీమేడ్ ప్యాకేజ్డ్ ఫుడ్ సప్లయర్స్( కాంట్రాక్టర్స్) ఉ న్నారో వారిని అదుపు, క్రమబద్ధం చేసే టూల్స్ పెద్దగా ఏవీ డెవలప్ అయినట్టు కనబడదు. అందువల్ల "అవినీతి తారా స్థాయి"లో జరిగే అవకాశం అక్కడ ఉ ంటుంది. మీరు "నిజంగానే" అవినీతిని అంతం చేయుటకు కంకణం కట్టుకొని ఉండి ఉంటే ఆ కాంట్రాక్టర్స్ మీద, వారు సప్లై చేసే మెటీరియల్ యొక్క నాణ్యత మరియు తూనికల ప్రమాణాలు పై దృష్టి పెట్టగలరు.

(అది నాకు పూర్తిగా తెలియదు గానీ) మీరు కూడా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారని విన్నాను. ఎంతో కొంత అభ్యుదయ భావాలు ఉండే ఉంటాయి. కావున మిమ్మల్ని కోరేదేమంటే – "పేదవాడిని నేరస్తుడిగా చేసే/ చూసే స్వభావాన్ని విడువగలరు. నేనెందుకు ఇలా చెబుతున్నానంటే – సమాజంలో ఎప్పుడూ, ఎల్లప్పుడూ, ఎక్కడైనా ఎవ్వడైనా "పెద్దోడు" అనిపించుకొంటున్న వాడే బాహాటంగా, నిర్భీతితో, నిర్లజ్జగా తప్పు చేయగలడు. దోపిడి చేయగలడు. దుర్నీతికి పాల్పడగలడు. తొలుత పెద్దోళ్లే తప్పు చేస్తారు. దాన్నిబట్టి ఆ దుర్నీతి కింది శ్రేణులకు పాకుతూ వస్తుంది. చిన్నోడు జంకుతు, జడుస్తు ఏవో ఎంగిలి మెతుకులకు ఆశ పడతాడు.'' ఇది గమనించి, మీరు చేయగలిగితే ఎవరైతే రెడీమేడ్ ప్యాకేజ్డ్ ఫుడ్ సప్లయర్స్ (కాంట్రాక్టర్స్) ఉన్నారో వారిపై, వారు సప్లై చేస్తున్న మెటీరియల్ యొక్క నాణ్యతా ప్రమాణాలు, తూనికలుపై "ప్రతి నిత్యం" దృష్టి పెట్టి, తద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన సరుకును అందేలా చూడండి.

ఇక చివరిగా....


మీరు కూడా రాయలసీమ కడప జిల్లా, పోరుమామిళ్ళ వాసి అనుకుంటా. అదే రాయలసీమలో లిఅనంతపూర్లో జిల్లా కలెక్టర్ గా పనిజేస్తూ, పేదవారి సంక్షేమం కోసం పాటుబడ్డ గంధం చంద్రుడు అనే ఆయన దళితుడు కాబట్టి ఇదే ప్రభుత్వం – ఒక సామాన్య ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు ఆయన్ను జిల్లా కలెక్టర్ పదవి నుండి తప్పించి, వ్యర్థ పదార్థాల యాజమాన్యం శాఖకు నెట్టేసింది. ఈ సంఘటనతో ముఖ్యమంత్రి ప్రతిష్ట చాలా మసకబారింది. (మరి మీరు కూడా అదే పేదల కోసం పనిజేస్తున్నాను అంటున్నారు. కానీ, మీరు రెడ్లు కాబట్టి, మీకేమి తీర్పు చెబుతుందో ప్రభుత్వం.?!

ఇప్పటికే చాలా చాలా చోట్ల దళితులపై అత్యాచారాలు, హత్యాకాండలు జరిగినా ఇప్పటి ప్రభుత్వం పట్టించుకోవటం లేదనే అప్రతిష్ట మూట కట్టుకొంది. అంగన్వాడీల్లో కూడా అత్యధికులు దళితులు, బీసీలే ఉంటారు. ఇప్పటికే మీరు కల్పిస్తున్న భయానక వాతావరణం వల్ల మీ ద్వారా ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడుతోంది. మీకు బాగా తెలుసు...సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు మాత్రవేనని. ప్రభుత్వాలను అవే మార్చగలవని! అందువల్ల దయచేసి ప్రభుత్వం పై ఆ వ్యతిరేక భావన కలగకుండా నిలువరింపజేయుటకైనా పిచ్చుకల పై బ్రహ్మాస్త్రాలు సంధించే ప్రచార కార్యక్రమాలు మానుకొంటె ప్రభుత్వానికి మేలు చేసిన వారవుతారు.

**మా. రాజేంద్రన్**
**అడ్వకేట్, సామాజిక కార్యకర్త,**
**ఫ్రీలాన్స్ జర్నలిస్టు.**

# రాజ్యాంగ స్వరూపాన్ని మార్చే చర్య!

నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంలో కొత్తగా ముద్రించి పార్లమెంటు సభ్యులకు పంచిపెట్టిన భారత రాజ్యాంగం ప్రతులలో ఒక పెద్ద తప్పు జరిగిందని, ఆ తప్పు ఉద్దేశపూర్వకంగా చేసినట్లుగా ఉందని లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధీర్ రంజన్ చౌధురీ ఇటీవల ప్రకటించారు. భారత రాజ్యాంగం ప్రతులలోని పీఠికలో భారతదేశాన్ని ఒక సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య రిపబ్లిక్ అని పేర్కొన్న వాక్యం నుంచి Socialist, Secular అన్న పదాలను తొలగించారని ఆయన ప్రకటించారు. భారత రాజ్యాంగానికి పీఠిక ఒక ఆత్మ లాంటిది. 1973లో కేశవానందభారతి కేసులోనూ, 1995లో తిరిగి ఎల్ఐసి కేసులోనూ భారత సుప్రీంకోర్టు రాజ్యాంగం యొక్క పీఠిక భారత సంవిధానంలోని ఒక విడదీయరాని అంతర్భాగమని విస్పష్టంగా తీర్పునిచ్చింది. ప్రజలు, ప్రభుత్వం రాజ్యాంగంలోని ప్రతి మాటకూ విలువ, పవిత్రత, గౌరవం ఇవ్వాలి. ఇప్పుడు రాజ్యాంగం పట్ల అలక్ష్యంతో, లెక్కలేనితనంతో ఉద్దేశపూర్వకమే అనిపిస్తున్న ఇంత పెద్ద తప్పు చేసిన కేంద్ర ప్రభుత్వం దీనికి బాధ్యత వహిస్తుందా? ఇందుకు నైతిక బాధ్యత వహించి ప్రధాని మోదీ తన పదవికి తక్షణం రాజీనామా చేయాలి. మారుతున్న భారత సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులకు, అవసరాలకు అనుగుణంగా భారత రాజ్యాంగంలో సవరణలు చేసే వీలుంది. అలా 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగానికి 1951 జూన్ 18న మొదటి సవరణ జరిగింది. ఇక అప్పటినుంచీ, ఇప్పటిదాకా రాజ్యాంగానికి 105 సవరణలు జరిగాయి. భారత రాజ్యాంగం శిలాశాసనం కాదు, అవసరమైతే సవరణలు ఎన్నైనా చేసుకోవచ్చు. రాజ్యసభ లేక లోక్‌సభలో సవరణ బిల్లు ప్రవేశపెడితే, అది ఉభయసభల ఆమోదం పొందాలి. ప్రతి సభలో హాజరైన సభ్యులలో మూడింట రెండు వంతుల సభ్యుల ఆమోదం పొందాలి. రాజ్యాంగ సవరణ చేసే విధానం భారత రాజ్యాంగంలోని 368వ అధికరణంలో వివరంగా ఉంది. దానికొక ప్రత్యేకమైన విధానం ఉంది. ఇప్పటి కేంద్ర ప్రభుత్వానికి, భాజపా భావజాలానికి 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలు రుచించకపోవచ్చు. అంతమాత్రాన రాజ్యాంగానికి ఆత్మవంటిదని భావించే, రాజ్యాంగంలోని అంతర్భాగమని సుప్రీంకోర్టు స్పష్టంగా నిర్ధారించిన రాజ్యాంగ పీఠిక జోలికి వెళ్ళటం పెద్ద సాహసమే. పీఠికలోని 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాలను ఎలాంటి రాజ్యాంగ సవరణ చేయకుండానే తొలగించటం తీవ్రమైన విషయం. ఇది నిస్సందేహంగా




రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే దుస్సాహసిక చర్యే. ఇది పొరపాటు కానేకాదు. ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య. ఇది భారత ప్రజలను అవమానించటమే. దీనిపై సుప్రీంకోర్టు స్పందన ఎలా ఉంటుందో చూడాలి.

# ఈసారి ఎన్నికల్లో హంగ్ తప్పదా..?

విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): గత ఎన్నికల్లో అప్రతిహత విజయం సాధించిన వై ఎస్ ఆర్ సి పి కి ఈసారి తమ ఓటు బ్యాంక్ గా భావిస్తున్న వారినుండే మొండి చెయ్యి తప్పదా అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.గత ఎన్నికల్లో వై సి పి కి ఓటు బ్యాంక్ గా ఉన్న క్రైస్తవులు, ముస్లిం లు ఈసారి జగన్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నట్లు సమాచారం.క్రైస్తవులపై దాడులు పెరిగినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో క్రైస్తవులు తమ ఓటును పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడడం తో ఆ పార్టీ వైపు ఈ ఓటు బ్యాంక్ వెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మిగిలిన కాస్తో కూస్తో ఓట్లు ఈసారి ఒకవేళ టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే,ఆ రెండు పార్టీల ఉమ్మడి అభ్యర్థుల వైపు వెళ్లొచ్చు. అందుకే ఈసారి ఏ పార్టీ కి అధికారం దక్కక హంగ్ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నది మరో వాదన.

గత ఎన్నికల్లో దాదాపు 15 వేలకు అటు ఇటుగా స్వల్ప మెజారిటీతో వై ఎస్ ఆర్ సి పి గెలుపొందిన సీట్లు 72 ఉండగా ఆ 72 స్థానాలలో కూడా వై సి పి కి క్రైస్తవుల, ముస్లిం వంటి బహుజనుల ఓట్లే అధికంగా పడ్డాయి. ఇప్పుడు అవే ఓట్లు వై సి పి కి వ్యతిరేకంగా మారితే అధికారం దక్కడం అటుంచి సగానికి సగం సీట్లను వై సి పి కోల్పోయే అవకాశం కనిపిస్తుంది. ఇక మరో వైపు ప్రభుత్వ ఉద్యోగుల్లో ప్రభుత్వం తమకు అనుకూలంగా ఎటువంటి పనులు చేయలేదని పైపెచ్చు జీతాలు కూడా సకాలంలో చెల్లించకపోవడం , పైగా ప్రభుత్వం పథకాల పేరిట ఖజానాను పందేరం చేస్తుండడం కూడా వై సి పి కి ప్రతికూలంగా తయారయ్యింది. ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి దాదాపు వందలమంది ఓటర్లను ప్రభావితం చేయగలడు. ఏ విధంగా చూసినా వై సి పి తనకు అనుకూలంగా ఉన్నవారిని కూడా చేజేతులా వదులుకుంటుందా అన్నది విమర్శకుల వాదన.క్రైస్తవులపై దాడులకు ప్రభుత్వం తగిన విధంగా స్పందించి ఉంటే ఆ వర్గం ఓట్లు గంప గుత్తగా పడేవని, ఇప్పుడు ఆ వర్గం వారు ఆంధ్రప్రదేశ్ లో పార్స్ ఆధ్వర్యంలో వస్తున్న నూతన రాజకీయ పార్టీ కి మద్దత్తు ఇచ్చే దిశలో ఆలోచిస్తున్నట్లు సమాచారం.అదే గనక జరిగితే ఈసారి ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీ సీట్లు రాక హంగ్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నది సుస్పష్టంగా కనిపిస్తుంది.ఇంకా ఎన్నికలకు కొన్ని నెలల సమయం ఉండడంతో ప్రభుత్వం ఏదైనా దిద్దుబాటు చర్యలు తీసుకుంటుందో లేక తమ ఓటు బ్యాంక్ ను వ్యతిరేక ఓటుగా మలుచుకుంటుందో వేచి చూడాలి.

## ఇంటింటి ప్రచారం..

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుండగా చంద్రబాబు ప్రతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం పై ఆధిపత్యం సాధించే లక్ష్యం తో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్కిల్ స్కామ్ గురించి ఇంటింటి ప్రచారం చేయడానికి సన్నాహాలు మొదలు పెట్టారు. నియోజకవర్గ ప్రజలకు స్కిల్ స్కామ్ ఎలా జరిగింది.. అందులో చంద్రబాబు ఎలా ముద్దాయి అయ్యారో వివరంగా తెలియచేయడం ద్వారా ఆయన ప్రతిష్ట ను దెబ్బ తీయాలను కుంటున్నారు. అదికూడా ఎటువంటి ఆర్భాటం లేకుండా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజాభిప్రాయం తెలుసుకునే క్రమంలోనే స్కిల్ స్కామ్ జరిగిన తీరును వివరించేందుకు నిర్ణయించుకున్నారు. ఈ ప్రచారం కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు ప్రతిష్ట ను మరింత మసకబారుస్తుందని వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఒక విధంగా దొరికిన అవకాశాన్ని వినియోగించుకుని చంద్రబాబు ను ముందుగా ఆయన ప్రతినిధ్యం వహిస్తున్న కుప్పం నుంచే దెబ్బ తీయడానికి అధికార పార్టీ వ్యూహాత్మాకంగా చేస్తున్న ప్రయత్నాలు ఏ మేరకు ఉపకరిస్తుందో తెలియాలంటే వేచిచూడాల్సిందే.

## బీజేపీకి బైబై..! మళ్లీ టీడీపీకి సైసై..!

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకంటే గోనుగుంట్ల టీడీపీ నేతలను మించిపోయేలా చంద్రబాబు అరెస్టుపై ఉద్యమిస్తున్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి మాత్రమే స్పందించారు. ఆ పార్టీలో మిగతా నేతలెవరూ చంద్రబాబు అరెస్టుపై పెద్దగా స్పందించలేదు. కానీ గోనుగుంట్ల సూర్యనారాయణ చంద్రబాబుకు మద్దతుగా ఉద్యమమే చేపట్టారు. ఏకంగా లక్ష పోస్ట్ కార్డులను రాష్ట్రపతికి పంపించి చంద్రబాబు అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరో 20 వేల పోస్టుకార్డులను సంఘీభావంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబుకు పంపించారు. చంద్రబాబు అరెస్టు అంశంలో ఏపీ బీజేపీ నాయకులు ఎవరూ స్పందించవద్దని పార్టీ పెద్దలనుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి. అయినా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టటంపై బీజేపీతో పాటు టీడీపీలోనూ పెద్ద చర్చే జరుగుతోంది. బీజేపీపై ఆయనది ధిక్కారస్వరమా లేదంటే టీడీపీ వైపు అడుగులు వేస్తున్నారని అనుకోవచ్చా? మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోస్ట్ కార్డులు దొరకడం కష్టమైపోయిందట. అర్ధ రూపాయికి దొరికే పోస్ట్ కార్డులు స్థానికంగా దొరకపోవడంతో కర్ణాటక నుంచి రూపాయిన్నర పెట్టి తెప్పించి మరీ ఉద్యమసెగ తగ్గకుండా చూస్తున్నారట మాజీ ఎమ్మెల్యే.వాస్తవానికి గోనుగుంట్ల సూర్యనారాయణ చంద్రబాబుకు ఒకప్పుడు వీరవిధేయుడు. అయినా 2019 ఎన్నికల్లో ఓడిపోగానే కండువా మార్చేశారు. చంద్రబాబు అనుమతితోనే అప్పట్లో బీజేపీలో చేరారన్న ప్రచారం కూడా సాగింది. మరి ఇప్పుడు ఎందుకు టీడీపీకి దగ్గరవుతున్నారంటే వచ్చే ఎన్నికల్లో ధర్మవరం టికెట్ ఆశిస్తున్నారని గోనుగుంట్ల అనుచరులు బహిరంగంగానే చెబుతున్నారు. ఒకవైపు బీజేపీ చంద్రబాబు అరెస్టుపై ఎవరూ స్పందించవద్దని చెప్పిన తర్వాతకూడా ఇంత ధైర్యంగా చంద్రబాబు మద్దతుగా గోనుగుంట్ల పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టడం వెనుక కచ్చితంగా రాజకీయ కోణం కనిపిస్తోంది. ఒకవేళ అదే నిజమైతే ధర్మవరంలో రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయి.. ధర్మవరం టీడీపీ ఇంచార్జిగా ఉన్న పరిటాల శ్రీరామ్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. సునీతకు రాప్తాడు, ధర్మవరం టికెట్ శ్రీరామ్‌కి ఖాయమంటున్నారు పార్టీ తమ్ముళ్లు. ఇలాంటి పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల చంద్రబాబుకు మద్దతు ప్రకటించటంతో పాటు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టడం వెనుక అంతర్యం ఏమై ఉంటుదని ధర్మవరం నియోజకవర్గంలో జరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే మళ్లీ టీడీపీలోకి వస్తారని ఏడాదికాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ ఆయన టీడీపీలోకి వస్తానన్న సంకేతాలు ఇవ్వలేదు. అయితే ఈ పోస్ట్ కార్డు ఉద్యమంతో త్వరలోనే టీడీపీలోకి రాబోతున్నట్లు చెప్పకనే చెప్పినట్లయింది. మరి ఆయనొస్తే పరిటాల వారసుడి పరిస్థితేంటో?

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థిని విద్యార్థుల ఎంపిక కార్యక్రమం



రైల్వే కోడూరు ప్రజాపాలన ::అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం కే. బుడుగుంట పల్లి పంచాయితీ లోని ప్రభుత్వ పాఠశాల నందు మంగళవారం ఉదయం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం ఐదు మండలాల లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు సుమారు 50 పాఠశాలల నుండి 600 మంది కి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అండర్ 14 అండర్ 17 సెలెక్షన్స్ ద్వారా వాలీబాల్, ఫుట్ బాల్, త్రో బాల్, కోకో, బాల్ బ్యాడ్మింటన్, సెటిల్, కబాడీ మొదలగు క్రీడలకు సంబంధించి ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ క్రీడలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు అక్టోబర్ నెలలో జిల్లా స్థాయిలో జరుగు క్రీడా పోటీలకు పాల్గొనవలసి ఉంటుందని క్రీడా నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని చిట్వేలి ఉపాధ్యాయుడు డేవిడ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా కె. బుడుగుంట పల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపికలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు పట్టణ సర్పంచ్ శివయ్య, వైయస్సార్సీపి పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్, ఏపీటీడీసీ డైరెక్టర్ మందల నాగేంద్ర పాల్గొన్నారు.

## యువతకు హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన అవసరం

**టూ టౌన్ ఎస్.ఐ ఎన్. లక్ష్మణ రావు**

శ్రీకాకుళం ప్రజాపాలన ::శ్రీకాకుళం స్థానిక బాపూజీ కళామందిర్ లో జరుగుతున్న బాలు స్వరనీరాజనం త్రి లో భాగంగా జిల్లాలో ప్రతిభావంతులను వెలికితీయాలనే ముఖ్య ఉద్దేశంతో తలపెట్టిన కార్యక్రమం అందరి సహకారంతో విజయవంతమైందని సాయి బాబా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుండి ఎంతో మంది ప్రతిభకలవారు ఉన్నారని వారికి ఒక వేదికగా ఈ రోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టూ టౌన్ ఎస్. ఐ ఎన్. లక్ష్మణ రావు మాట్లాడుతూ జిల్లా నలుమూలలా వుండే ప్రతిభావంతులను గుర్తించి కార్యక్రమాలు చెయ్యటం అభినందనీయమన్నారు. అలాగే యువతను దృష్టిలో పెట్టుకొని వాళ్లల్లో అవగాహన రావటం కోసం తలపెట్టిన హ్యూమన్ ట్రాఫికింగ్ కాన్సెప్ట్ ఆలోచింపజేసే విధంగా ఉందని అందుకు ముందుకు వచ్చిన మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ, ఆదిత్య ఈవెంట్స్ అనిల్, కళింగాంధ్ర, వీరికి అన్ని విధాలుగా సహకరించిన జర్నలిస్ట్ శివతేజలకు కృతజ్ఞతలు తెలిపి మీ సేవలు ఇలాగే కొనసాగాలని అన్నారు. అనంతరం హ్యూమన్ ట్రాఫికింగ్ లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను జై శ్రీరామ్, సాయి బాబా, ఇండియన్ ఆర్మీ కాలింగ్ డైరెక్టర్ రమణ, పలు స్వచ్ఛంద సంస్థల చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు పొడుగు. చరణ్, మదర్స్ సొసైటీ డా. పైడి. ప్రదీప్, ఉపాధ్యాయులు ఉర్లం. రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి దీపాలంకరణ

**గణపతి బప్పా మోరియా అంటూ మార్మోగిన ప్రాంగణం**

నరసన్నపేట ప్రజాపాలన ::శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారపుపేట ఎన్టీఆర్ పార్కు ఆవరణలో కొలువుదీరిన గణనాథునికి సోమవారం రాత్రి దీపారాధనలతో భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. ఇందులో భాగంగా దీపాలతో అలంకరించిన శివలింగం, శంఖం, విష్ణుచక్రం, స్వస్తిక్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ గణేశుని నామస్మరణతో ప్రాంగణమంతా హొరెత్తించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గౌతమ్ నవీన్, సుబ్బు, విష్ణు, ప్రణీత్, లక్ష్మి నారాయణ, వంశి , వరుణ్ సాయి, రోహిత్ , రత్న, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## మేరీ మిట్టి మేరీ దేశ్


**కుప్పిలి గ్రామంలో దేశ భక్తి నినాదాలతో ర్యాలీ**



ఎచ్చెర్ల : ప్రజాపాలన :శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, కుప్పిలి గ్రామంలో నేడు ఆజాది క అమృత్ మహొత్సవ్ లో భాగంగా మేరీ మిట్టి మేరీ దేశ్ ర్యాలీని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిర్వహించారు. భారత దేశ ప్రధాని మోదీ పిలుపు మేరకు స్వతంత్ర సమర యోధుల చిత్రపటాలతో, జాతీయ జండాలతో గ్రామ వీధులలో దేశ భక్తి గీతాలు, నినాదాలతో విద్యార్థులు అమృత్ మహొత్సవాణ్ని నిర్వహించటం గొప్ప విషయమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.పద్మకుమారి, స్టాఫ్ సెక్రెటరి పి. నాగేశ్వర రావు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## అగాపే పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యానివర్స్ డే వేడుకలు

విజయవాడ ప్రజాపాలన :అగాపే పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



(గంట్యాడ మండలం పాస్టర్స్ ఫెలోషిప్) యానివర్స్ డే పేద వేమలి గ్రామంలో గల జీసస్ బస్సింగ్ సెర్చ్ సంఘ కాపరి ఎస్. నిర్మలమ్మ మరియు మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మరియు వాగ్యోపదేశకులుగా రెవ. కె వివేకానంద పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేవుని కాపర్లమైన మనము ప్రతి విషయంలో దేవునిపైనే ఆధారపడాలని, ఎవరికి ఇవ్వని ప్రాధాన్యత దేవుడు కాపర్లమైన మనకు ఇచ్చి ఉన్నాడని, దేవుడు మనకు అప్పగించిన పనిని నమ్మకముగా చేయాలని, మోసేలాంటి ఓర్పు,సహనము, దీర్ఘ శాంతము కలిగి ఉండి ఏసుక్రీస్తు వారి జీవితాన్ని మన అనుదిన జీవితంలో కలిగి ఉండి మన విశ్వాసులకు మాదిరిగా నిలబడాలని తెలియజేశారు. అనంతరం రెవ కె వివేకానంద పాస్టర్స్ అందరూ సన్మానం చేయడం వచ్చిన వారందరికీ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంట్యాడ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.డా. ఎం. జీవన్ కుమార్, ఉపాధ్యక్షులు రెవ. డి. ఎస్. రాజు, సెక్రటరీ రెవ బి.జె. రాజు, ట్రెజరర్ రెవ ఎ.పుష్ప నాదం మరియు గంట్యాడ మండల పాస్టర్స్ పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి: వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి




చీరాల, సెప్టెంబర్ 26, ప్రజాపాలన : రైతులు, పశు పోషకులు, ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతో, వైసిపి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వీటిలో భాగంగా,గొర్రెలు, మేకల పెంపక దారులకు, సబ్సిడీ పై అందజేస్తున్న రుణాలను, సద్వినియోగం చేసుకోవాల ని, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి కోరారు. బాపట్ల వ్యవసాయ కళాశాల నందు, గొర్రెలు, మేకలు పెంపక దారుల కు ఇచ్చు సబ్సిడీ ఋణంపై,జిల్లాస్థాయి అవగాహనా సదస్సులో ఛైర్మన్ రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రమణారెడ్డి మాట్లా డుతూ, చీరాల నియోజకవర్గ పరిధిలో, రైతులు, పశుపోషకులు, గొర్రెల మేకల పెంపకం దారుల అభ్యున్నతికి, ముఖ్యమంత్రి జగన్ ఆశయా లకనుగుణంగా, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు చేస్తున్న కృషి అమోఘమని, వారు చేస్తున్న కృషి ని వివరించారు. చీరాల నుండి గొర్రెల పెంపకం దారులు, రైతులతో కలిసి, చీరాల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు హాజరైయ్యారు.

## టిసిఎస్ నేషనల్ లెవెల్ రూరల్ ఐటీ క్విజ్ కు విశేష స్పందన



చీరాల, సెప్టెంబర్ 26, ప్రజాపాలన : బాపట్ల జిల్లా స్థాయిలో ఏబిఎంపాఠశాలలో నిర్వహించి న, టిసిఎస్ నేషనల్ లెవెల్ రూరల్ ఐటీ క్విజ్ -2023 కు విశేష స్పందన లభించిందని, బాపట్ల జిల్లాలోని 25 మండలాల నుండి, 61మంది విద్యార్థు లు హాజరు కాగా, పోటీలకు హాజరై న విద్యార్థులలో, 23 మంది విద్యార్థులను, రాష్ట్రస్థా యి పోటీలకు ఎంపిక చేయటం జరిగిందని, బాపట్ల జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ తెలిపారు. వీరిలో నగరం మండ లం జిల్లాపరిషత్ హైస్కూల్ ఉల్లిపాలెంకు చెందిన జ్యోతి రావు సాయిపతి, ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, జిల్లా పరిషత్ హైస్కూల్ చెరుకుపల్లి కి చెందిన ఏ.పూర్ణేంద్ర మౌళీశ్వర్ రెండవ స్థానాన్ని దక్కించుకున్నాడు.రాష్ట్రస్థాయి కి ఎంపికైన విద్యార్థులందరికీ, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమానికి తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా ధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 50మంది ఉపాధ్యాయులు హాజరైయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపి కైన విద్యార్థులను, బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జే.రామా రావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ లు అభినందించారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి డిబిఆర్సి చేస్తున్న కృషి అభినందనీయం: చీరాల ఎంపీడీవో నేతాజీ




చీరాల, సెప్టెంబర్ 26, ప్రజాపాలన : అణగారిన వర్గాల అభ్యున్నతికి డిబిఆర్సి చేస్తున్న కృషి అభినందనీయమని, చీరాల ఎంపీడీవో నేతాజీ అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో, వెస్ట్ పిక్కర్లు, సంచార జాతులకు, అధికారులతో ముఖాముఖి కార్యక్రమం, చీరాల ఎన్జీవో భవనంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిబిఆర్సి ప్రోగ్రాం స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ రమణమూర్తి మాట్లాడుతూ, సంచార జాతులు, వేస్ట్ పిక్కర్లు, పూర్తి స్థాయిలో పథకాలను పొందలేక పోతున్నారన్నారు. అందుకు కారణం చదువులు వలన వచ్చే, ఫలాలను అందుకోలేకపోవడమే అన్నారు. మారుతున్న కా లానుగుణంగా మారవలసిన ఆవశ్యకత ఉందన్నారు. తమ నైపుణ్యాలను పెంపొందించు కొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.గౌరవ అతిథిగా హాజరైన చీరాల ఎంపీడీవో కే.నేతాజీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకా లు అందించేందుకు, తమ వంతు కృషి చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాలు పొందడానికి, వస్తున్న ఆటంకాలేమిటో గుర్తించి, వాటిని సరి చేసుకోవాలని సంచారజాతులకు సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ బిడ్డలను పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని హితవు పలికారు.ఈ క్రమంలో పాఠశాల స్థాయిలో, ఏమైనా సమస్యలు ఉంటే, తాము వాటిని పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. చీరాల పురపాలక కార్యాలయం మేనేజర్ శ్యామలదేవి మాట్లాడుతూ, ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించాలని, సంచార జాతులు, వేస్ట్ పిక్కర్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, వారికి తగిన సహాయ సహకారాలు, పురపాలక కార్యాలయంనుంచి, ఎప్పు డు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.శేషు బాబు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎన్.రామకృష్ణ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కో-ఆర్డినేటర్ వి.భగవాన్ దాస్, షాడోస్ సంస్థ ప్రతినిధి రాజా సాల్మన్, వివిధ సచివా లయాల అధికారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సంచార జాతులు, వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు.

## శ్రీ సాయి నాయి బహ్మణ సేవా సంఘచే చంద్రబాబు విడుదల కోరుతు ప్రతేక పూజలు



గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని విఘ్నేశ్వరదేవస్థానంలో మంగళవారం గుడివాడ నియోజకవర్గం శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ త్వరగా బయటికి రావాలని విఘ్నేశ్వరుని ప్రతేక పూజలు చేసి 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ సవిత సమాజం అధ్యక్షులు దేవరపల్లి కోటి మాట్లాడుతూ జగన్‌మోహనరెడ్డి పాలనలో అన్ని వర్గల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతునరన్నారు. జగన్ అర్థిక నేరాలు చేసి 16నెల జైల్ జీవితం గడిపి వచ్చి నేడు నీతి వాఖ్యలు వలించడం శోచనీయమన్నారు. చంద్రబాబుకు ప్రజల మద్దతుతో పాటు దేవుని కృపతో త్వరలోనే విడుదల అవుతరన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు వికూర్తి పోతురాజు, సిహెచ్ దుర్గారావు, సుబ్రహ్మణ్యం, పానేశ్వరావు, రాముడు, శంకర్, గుండెమెడ రాఘవేంద్రరావు, మురళి, మణికంత, దుర్గ, వెంకటేశ్వరరావు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వివిధ పోటిలలో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ



గుడివాడ : రోటరీ క్లబ్ యువజనోత్సవాలలో భాగంగా జరిగిన వివిధ ప్రతిభ పోటీలలో గౌతమ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అన్ని అంశలలో ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపల్స్ ఎం.సత్యరామ్, పి.లక్ష్మీప్రసాద్, కె.జ్యోతి, జబ్రినాలు తెలిపారు. మంగళవారం స్థానిక గౌతమ్ స్కూల్ అవరణలో విద్యార్థుల అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యూత్ ఫెస్టివల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు వివిధ పోటీలలో ప్రధమ స్థానాలు సాధించి బహుమతులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివిధ పోటిలలో మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ



గుడివాడ : రోటరీ క్లబ్ యువజనోత్సవాలలో భాగంగా జరిగిన వివిధ ప్రతిభ పోటీలలో మాంటిస్సోరి విద్యార్థిని విద్యార్థులు వివిధ అంశాలలో విజయం సాధించినట్లు స్కూల్ ప్రసిడెంట్ వి,లక్ష్మి, కరస్పాండెంట్ పి.వి.వి రమాదుర్గ, హెచ్.ఎం జి.పద్మవతిలు తెలిపారు. మంగళవారం స్థానిక గౌతమ్ స్కూల్ అవరణలో విద్యార్థుల అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యూత్ ఫెస్టివల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు వివిధ పోటీలలో ప్రధమ స్థానాలు సాధించి బహుమతులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బేడ బుడ్గ జంగం కమ్యూనిటినీ షెడ్యూలు కులాల (ఎస్.సి) జాబితాలో చేర్చిన సందర్భంగా హర్షం వ్యక్తం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 26: విశాఖ జిల్లా బేడా ,బుడగ జంగాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్రెడ్డి బేడ, బుడగ జంగం కమ్యూనిటినీ షెడ్యూలు కులాల (ఎస్.సి) జాబితాలో చేరుస్తూ అసెంబ్లీ తీర్మానం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రివర్యులకు ధన్యవాదములు తెలుపుతూ రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు ఆదేశాలతో పాలాభిషేకం చేయటం జరిగింది.ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తూ వస్తున్న మా కులానికి వైఎస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీ తీర్మానం చేసిన సందర్భంగా మా బేడ బుడగ జంగం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కడమంచి. తాతారావు , కడమంచి.బాబురావు , కడమంచి.నాగరాజు, అప్పలస్వామి,కొండయ్య,పేర్ల వెంకటేష్,వీరన్న , అధిక సంఖ్యలో బేడ బుడ్గ జంగం వర్గానికి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన వైసిపి నాయకులు సైలెంట్ కిల్లర్ అయ్యారు: డాక్టర్ కడియాల




పల్నాడు జిల్లా. నరసరావుపేట .సెప్టెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): కరుడు గట్టిన వైసిపి నాయకులు సైలెంట్ కిల్ల ర్లు మారారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వర్లు ఘాటుగా విమర్శించారు. మంగళవారం నరసరావుపేట నియోజకవర్గం లోని 7వ క్లస్టర్ వారి ఆధ్వర్యంలోనీ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వర మాట్లాడుతూ SIEMENS అనేది ఒక ప్రపంచ వ్యాప్త సమస్త ఆ సమస్త డిజైన్ టెక్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు స్టీల్ డెవలప్మెంట్ చేయడం జరిగింది. అది ఎప్పుడో నిరూపితమైనదని అన్నారు.వచ్చి రాంగానే ప్రజా వేదిక నాశనం చేయడంతో పూనుకొని, 34 వేల ఎకరాల భూమి ఇచ్చిన రైతుల్ని నాశనం చేసి, పోలవరాన్ని పాడు చేశారు ఇవన్నీ మనం చెప్పడం కాదు ఈరోజు కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా బహిరంగపరిచారు. 11 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రజా వేదన కోలగొట్టారు. పదివేల కోట్లతో నిర్మించిన రాజధాని , రాజధాని బిల్డింగ్లు రోడ్లను నాశనం చేశార ని అన్నారు. లేని రింగ్ రోడ్డు లో 14 నిందితుడిగా నారా లోకేష్ ను చేర్చారు, అసలు రింగురోడ్డే లేదు దాని మీద కేసులు ఏంటయ్యా మంత్రి నారాయణ లాంటివారు గతంలోనే వీటిపై బ్రెయిన్ తీసుకున్నారు కానీ ఈరోజు నారా లోకేష్ అరెస్టు చేయాలా అని ఈ ప్రభుత్వం తహతహలాడుతుంది. ఈరోజు నారా లోకేష్ ఒక యువగళం అగ్ని కలిగై, రాష్ట్రాన్ని ఒక ఊపు ఊపాడు పాదయాత్ర ద్వారా. లోకేష్ మహిళా శక్తి ద్వారా ఊరు వాడని కలుపుకొని పోతున్నాడు ఇది ఇలాగే కొనసాగితే ఈ సైకో ముఖ్యమంత్రి కొట్టకపోతాడనే భయంతో లోకేష్ ను కూడా అరెస్టు చేయాలి అని కుట్రలు పొందుతున్నారు. ఈరోజు OPకి ఒక వైసిపి పక్షపాతి వ్యాపారస్తులు వచ్చారు, వారు ఏంటండీ ఈ దారుణం, ఎప్పుడూ చూడలేదు..మీరేనా మాట్లాడుతుంది అని అడిగి..వారు మాట్లాడుతూ మేమంతా సైలెంట్ కిల్లర్స్ అండి మేమంతా రెడీగా ఉన్నా ఒక్క ఓటు కూడా పడదు ఈసారి వాళ్లకి, వాళ్లు ఆ మాట అంటే నాకు గగుర్పాటు వచ్చింది. వాళ్లలో వచ్చిన ఈ మార్పు తోనే జగన్ రెడ్డి దహనం అయిపోతాడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు మహిళ బిల్ అని మహిళలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### పీసీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 26. (ప్రజా పాలన ప్రతినిధి): ఎన్నికల ముందు మహిళా బిల్లు అని మహిళలను మోసం చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం మహిళ వ్యతిరేక ప్రభుత్వం అని పిసిసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియ కుమారి అన్నారు. మంగళవారం నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్నాటి జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారి , జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాంతియా కుమారి మాట్లాడుతూ బిజెపి వైసిపి పాలనలో మహిళలపై దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని అన్నారు .బిజెపి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచిన ఇన్నేళ్లు గుర్తురాని మహిళా బిల్లు ఎన్నికల ముందు ప్రవేశపెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. మహిళను మభ్య పెట్టడానికి బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశపెడుతున్నారని అన్నారు. మణిపూర్ లో ఎంతోమంది మహిళలను చిత్రహింసలు చేసి అత్యాచారాలు చేసి హత్యలకు గురి చేశారని అన్నారు. మహిళలపై బిజెపికి చిత్తశుద్ధి లేదని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపడతారని అన్నారు. బిజెపి ఉన్న రాష్ట్రాల్లో మహిళలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు .గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు మూడు లక్షల రూపాయలు మహిళలకు రైతులకు రుణమాఫీ వంటి పథకాలను అందిస్తామని అన్నారు. ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తామని, ప్రతి మహిళకు నెలకు 2,500 చొప్పున అందిస్తామని తెలిపారు. 200 యూనిట్లు కరెంటును ఉచితంగా అందిస్తామని తెలిపారు విద్యార్థులకు ఉచితంగా ఫీజులు అందించి వారి చదువుకు తోడ్పడతామని అన్నారు. పెన్షన్ను 4000 రూపాయలు చేస్తామని రాహుల్ గాంధీ ఎన్నికల హామీ ఇచ్చారని అన్ని హామీలు నెరవేరుస్తామని అన్నారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు బిజెపికి వైసిపికి వ్యతిరేకత ప్రారంభమైందని కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం చేకూరుతుందని అన్నారు . అనంతరం పల్నాడు జిల్లా అధ్యక్షులు అలగ్జాండర్ సుధాకర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షకు మద్దతు గా సిపిఐ,మాల మహానాడు







బాపట్ల జిల్లా ప్రజపాలన 26 తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కి నిరసనగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు బాబు కి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అని రిలే నిరాహార దీక్షబాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చెప్పటారు.ఈ రిలే నిరాహార దీక్షకు మద్దతు గా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి రోజన్ బాబు , దొడ్డ ప్రసన్న బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ...వైసిపి ప్రభుత్వం కు వణుకు పుట్టే ధర్నాలు, ర్యాలీ జరుపుకోదదని పోలీస్ లను పంపి గృహనిర్బంధం చేసి అక్రమ అరెస్ట్ లు చేయిస్తున్నారు.ప్రజాస్వామ్యం లో ఎన్నికైన ముఖ్యమంత్రివా లేకపోతే నీ అబ్బా జాగీరా.. జగన్ ఒక తెలివి లేని మూరు?డువు.చంద్ర బాబు నాయుడు ఏమైనా చట్టాన్ని అతిక్రమిచ్చాడా నోటీసులు ఏమైనా ఇచ్చారా అలా ఏమి చేయకుండు ఈ రోజు అక్రమంగా అరెస్ట్ చేశారు. న్యాయం గెలుస్తుంది,అందాం అండగా నిలుస్తాం, కలసి మెలసి పోరాటం చేద్దాము జగన్ మోహన్ రెడ్డి ని శంకరగిరి మాన్యాలకు పట్టించి రాష్ట్రాన్ని రక్షించుకొవాలన్నారుఈ సందర్భంగా రోజన్ బాబు మాట్లాడుతూ సంక్షేమ అనే ముసుగులో వైసిపి ప్రభుత్వం ఆగడాలు అతి దారుణం వున్నాయి. రాష్ట్రాన్నీ అల్లకల్లోలం చేశారు.ప్రజలు ఇప్పుడు వైసిపి అరాచకాలను తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారు

## విజ్ఞాన్ నిరులా విద్యార్థులకు ఉద్యోగాలు



గుంటూరు జిల్లా. గుంటూరు. సెప్టెంబర్ 26 (ప్రజా పాలన ప్రతినిధి.): తమ విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రముఖ సంస్థల్లో కొలువులకు ఎంపిక అయినట్లు విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజినీరింగ్ కళశాల ప్రిన్సిపాల్ డా. పాతూరి రాధిక వెల్లడించారు.ఈ మేరకు గుంటూరు, పలకలూరు రోడ్ లోని కళాశాలలో అభినందన నిర్వహించారు. మొత్తం 24 మంది విద్యార్థినిలు 2024 విద్యా సంవత్సరానికి గాను ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందులో ఐబియం బహుళజాతి సంస్థకు.. రూ. 11లక్షల వార్షిక వేతనంతో ఫైనల్ ఇయర్ ఈసిఈ విభాగానికి చెందిన ఎం. నిహారిక పార్వతి ఉద్యోగం సాధించింది అని, మరో 23మంది విద్యార్థినులు ఆక్సించిర్ సంస్థకు ఎంపిక అయినట్టు తెలిపారు. మరికొన్ని ప్రాంగణ నియామాక ఫలితాలు రావాల్సి ఉందని కళశాల ప్లేస్ మెంట్ అధికారి డా. ఎ. నరేష్ తెలిపారు. అత్యుత్తమ శిక్షణ ఇవ్వటం ద్వారా విద్యార్థుల నుండి మంచి ఫలితాలు రాబడుతున్నాం అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## జనసేనలో చేరిన వైసీపీ కార్యకర్తలు



నరసాపురం, సెప్టెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పట్ల ఆకర్షితులైన ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన సుమారు వందమంది వైసిపి పార్టీకి చెందిన కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. నరసాపురం మండలం మల్లవరంలంక గ్రామానికి చెందిన ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన సోడదాసి కర్నేలు, మురాల అభి, దిడ్ల నరేంద్ర, గండికోట రవిబాబు, మైలే మోషే, గొట్టుముక్కల జరిమేన్ రాజు, అయినపర్తి చిట్టిబాబు, దిడ్ల రవీంద్ర, కడలి తిమోతి, గూడూరి శ్రీను, గూడూరి రఘురామ్, కవురు కుమరస్వామి, గూడూరి కుమార్ బాబు, కవురు వెంకటేశులు, కవురు ప్రశాంత్ తదితర 100 మంది యువకులు జనసేన పార్టీ పట్ల ఆకర్షితులై మల్లవరంలంక గ్రామ జనసేన పార్టీ నాయకులు కుసుమ కిరణ్, కవురు మురళిల ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ సమక్షంలో మంగళవారం వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ వారికి పార్ట కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో జనసేన పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, ఇంటి మురళి, నల్లి రాజేష్, మల్లవరంలంక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## బస్సులను శుభ్రం చేసిన తెదేపా నేతలు




నరసాపురం, సెప్టెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అకమంగా అరెస్టు చేసి జైలులో ఉంచడాన్ని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 16వ రోజు మంగళవారం శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్షలను ప్రారంభించారు. పట్టణానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు బోరా చిన్నయమ్మ, మల్లాడి మూర్తి, గుడాల రామకృష్ణ, గుడాల సునీత, పి నాగేశ్వరరావు, కడలి నాగిశెట్టి, సోమరాజు శ్రీను, మామిడిశెట్టి ప్రసాదు, కడలి రమేష్, బస్వాని నాగమణి, శేఖర్, కొలచన పద్మ, మురపాక ఆదినారాయణ, సంసాని మూర్తి, ఆకుల భుజంగరావు, కోరాడ పాపారావు, రెడ్డి సూర్యనారాయణ, సంకు భాస్కర నాయుడు, రావి అప్పాజీ, కొల్లు పెద్దిరాజు, పెద్దసింగు శేఖర్, మల్లాడి నాగరాజు, పెద్దసింగు నారాయణ, పి తేజ, కొల్లు శ్రీనివాస్, కొల్లు కొండబాబు, ఎన్ రామకృష్ణ, పెనుమచ్చ సూర్యవతి, బండి కొమ్మి సాయి కుమారి, బెల లక్ష్మి, ఎన్ సాయికుమార్, గుగ్గిలపు బుజ్జి బాబు, అధికారి సూర్యనారాయణ, గోరు లింగరాజు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, శ్రీను, ముప్పిడి శేఖర్, గుడాల రమేష్, గంగయ్య, లక్ష్మణరావు తదితరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. దీక్షల అనంతరం పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు స్థానిక బస్టాండుకు చేరుకుని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బస్టాండ్ లోని బస్సులను శుభ్రం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమామహేశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నేతలు పాల్గొన్నారు.

## 14వ రోజు రూరల్ మండల నాయకులచే రిలే నిరహార దీక్షలు



గుడివాడ : తమ అధినేత చంద్రబాబును ఎన్ని ఆక్రమ కేసలు పెట్టిన కడిగి ముత్యంలా తిరిగి వస్తారాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 14వ రోజు రిలే నిరహారదీక్షలను రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళీ అధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న నాయకులకు పట్టణా, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి పాలన సైకో పాలనలగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆక్రమ కేసులు పెట్టిన కడిగిన ముత్యంలా తిరిగి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకరాల సురేష్, షయ్యద్ జబీన్, సింగవరపు ప్రభాకరరావు, యార్లగడ్డ సుధారాణి, షేక్ జానీషరీఫ్, ముళ్ళపూడి రమేష్ చౌదరి,మజ్జాడి నాగరాజు, అంగడాల వీర్రాజు, రేమల్లి రజనీకాంత్, చీకటి శేషగిరిరావు, కర్రే గిరి, మొండు జోజిబాబు, మిక్కిలినేని అమరబాబు, బస్వపున్నయ్య, అట్లూరి రమణప్రసాద్, అంగడాల శ్రీను, వంశీ, సుబ్బారావు, మర్కరాజు, నూతంకి కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజు శ్రీ పుష్పశయన గణపతిగా స్వామి వారి దర్శనం



గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో మంగళవారం గణపతి నవరాత్రి మహొత్సవాల భాగంగా 9వ రోజు శ్రీ పుష్పశయన గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యలు బంటుమిల్లి సూర్యనారాయణరావు, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, భారతి, రాధిక, తాత రజనీకుమారి, వేదపండితులు పాల్గొన్నారు.

## 16లక్షల చోరి కేసును చేదించిన 2టౌన్ పోలీసులు



గుడివాడ : స్థానిక శ్రీనివాస సెంటర్లో బంగారు ఆభరణాల తయారి దుకాణంలో ఈ నెల 14వ తేదీన జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. మంగళవారం 2టౌన్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో స్వాధీనం చేసుకున్న బంగారు బిస్కెట్లు, చోరీకి పాల్పడిన దొంగను విలేర్ల ముందు ప్రవేశపెట్టారు. 2టౌన్ సి.ఐ తులసీధర్ మాట్లాడుతూ సయాజి దేవ్కర్ దుకాణంలో చోరీ జరిగినట్లు ఈ నెల 14వ తేదీన ఫిర్యాదు అందిందన్నారు. తక్షణమే విచారణ చేపట్టాడం జరిగిందన్నారు. ప్రాథమిక విచారణలో వినోద్ పాటిల్ అనే యువకుడు దోపిడీ చేసినట్లు గుర్తించామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విజయవాడలో దొంగను అదుపులోకి తీసుకుని,16 లక్షల,30వేల విలువ చేసే 270 గ్రాముల 6 బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకుని 12 రోజుల్లోనే కేసును చేదించామని సీఐ చెప్పారు. కేసు పరిష్కారంలో కృషిచేసిన సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో ఎస్ఐ నాగరాజు, ఎఎస్ఐ శ్రీనివాసరావు, సింబ్బంది పాల్గొన్నారు.

## వివిధ పోటిలలో విశ్వభారతి 38 మంది విద్యార్థుల ప్రతిభ



గుడివాడ : రోటరీ క్లబ్ యువజనోత్సవాలలో పట్టణస్థాయిలో జరిగిన వివిధ ప్రతిభ పోటీలలో విశ్వభారతి ఇంగ్లీషు మీడియం విద్యార్థిని విద్యార్థులు అన్ని అంశలలో ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ అవరణలో విద్యార్థుల అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ యూత్ ఫెస్టివల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు 38 మంది వివిధ పోటీలలో ప్రథమ స్థానాలు సాధించి బహుమతులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మంజుల, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్మశాన ఆక్రమిత భూమిని కాపాడండి



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్ :శ్రీకాళహస్తి మండలం, నారాయణపురం గ్రామంలోని రెవెన్యూ లెక్క దాకల 425 ,433 సర్వే నంబర్లు ఊరందూరుగ్రామ రెవెన్యూ లెక్క దాకల సర్వే నంబర్లు 155 ,156, 177 గల భూమిని పెద్దల కాలంలో ఎరుకలు బాట అనే బండ్లబాటను గత 60 సంవత్సరాల ముందు జింగిల్ పాలెం, ఊ రందూరు నుంచి నారాయణపురం మీదుగా అరవ కొత్తూరు , సెరకులపాడు మొదలగు 15 గ్రామాలకు ఈ దారి వెళుతూ ఉండేది. కొంతమంది భూకబ్జాదారులు రఘురామిరెడ్డి, పెంచలయ్య, వెంకట ముని మరియు కొంతమంది వ్యక్తులు దీనిని ఆక్రమించుకుని వ్యవసాయం సాగిస్తూ గ్రామంలోని కొంతమందిని బలవంతంగా కాలర్ ఎగరేసి, రచ్చబండ దగ్గర అప్పుడప్పుడు రచ్చ చేస్తూ, రఘురాం రెడ్డి అనే వ్యక్తి పొలం గుండా రైతులు వెళ్లాలంటే అతను చెప్పినట్టు వినాలి . లేదంటే నా భూమి నుంచి వెళ్లలేరు అని బెదిరిస్తూ ఉంటారు. పోలీసు డిపార్ట్మెంట్ కి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు మీకు దిక్కు ఉండే చోట చెప్పుకోండి అంటూ పదేపదే మీసాలు మేలు చేస్తున్నారు. అనేకమార్లు రెవెన్యూ డిపార్ట్మెంట్ కి తెలియజేసిన ఫలితం లేదు. కలెక్టర్ గారికి కూడా రికార్డు మొత్తాన్ని స్పందనలో అందించాము. కావున దీనిని భూకబ్జా దారుల నుంచి కాపాడి, భవిష్యత్తు తరాల వారికి ఈ బండి బాటను ఏర్పాటు చేసి స్మశానానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నారాయణపురం గ్రామస్తులకు దీనిని శాశ్వత పరిష్కార మార్గం వైపు చూపగలరని, కలెక్టర్ కు, రెవెన్యూ అధికారులకు నారాయణపురం గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

## వరుపుల సత్యప్రభ రాజా పాదయాత్రకి అడుగుఅడుగునా జన నీరాజనం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్ నుండి యర్రవరం శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో భారీ స్థాయిలో పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో ప్రజలు,మహిళలు అడుగడుగునా నీరాజనాలతో హారతులు ఇచ్చి పాదయాత్రలో అడుగులు కలిపారు. నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు జనసైనికులు పాదయాత్రలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ పరిశీలికులు మెట్ల రమణబాబు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ,టీడీపీ నాయకులు యనమల కృష్ణుడు,నియోజకవర్గం జనసేన ఇంచార్జి వరుపుల తమ్మయ్యబాబుతో పాటు కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని పాదయాత్రకు మద్దతు పలికారు. పాదయాత్ర అనంతరం యర్రవరం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి వరుపుల సత్యప్రభ రాజా మీడియాతో మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబుపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ నాయకుడిని విడుదల చేసే వరకు నిరంతరం ఉద్యమాలు చేపడుతూనే ఉంటామని తెలిపారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని తెలుపుతూ, ప్రభుత్వం చేస్తున్న అవినీతి,అక్రమ కేసులు,అన్యాయాలపై మండిపడ్డారు. సీఎం జగన్మోహన్రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని యర్రవరం ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని వేడుకొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొదిరెడ్డి గోపి,జ్యోతుల పెదబాబు,సూతి బూరయ్య,బస్సా ప్రసాద్,సర్పంచులు సూర్నీడి సురేష్ కుమార్,మంతెన వెంకట రమణ,మూది నారాయణ స్వామి,కొమ్ములకన్నబాబు,ముదునూరిమురళి రాజు,బద్ది రామారావు,అమరాది వెంకట్రావు,వెన్నా శివ,తెలుగుదేశం పార్టీ శ్రేణులు,జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


## ప్రపంచ మేధావులు గుర్తించిన నాయకుడు చంద్రబాబు

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి.): ప్రపంచ మేధావులు గుర్తించిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అలాంటి మహా నాయకుడును అరెస్టు చేయటం దారుణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం మంగళవారం అరండల్ పేట లోని తమ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత 15 రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తున్నామని సీనియర్ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నా రో ప్రజలు చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో 315 కోట్ల రూపాయలు దోచుకున్నాడని ఆరోపణ చేయటం బాధాకరమని అన్నారు నిజంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దోచుకోవాలని అనుకుంటే 14 సంవత్సరాల పరిపాలనలో కోట్ల రూపాయల దోచుకునే వాళ్లను అన్నారు సిబిఐ వాళ్ళు కావాలని సాక్షాల ను తారుమారు చేస్తూ చంద్రబాబు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి సీఎం అయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఉన్న ఆస్తులు ఎంతో ప్రజలకు చెప్పాలని అన్నారు ప్రసాద్ రెడ్డి ని అడ్డంపెట్టి లేపాక్షి భూముల్లో 8 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు జగన్ అవినీతిపరుడని 45 వేల కోట్ల రూపాయలు దోచుకున్నాడని ఈడీ చెప్పిన అతను బెయిల్ పై బయటకు వచ్చిన ఇంతవరకు అతను పై చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. జగన్ దోపిడీని ప్రజలు చూస్తున్నారని రానున్న ఎన్నికలలో 160 పైన తెలుగుదేశం పార్టీ గెలుచుకొని ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పట్టణం గ్రామస్థాయి నుండి వేలాది మంది కార్యకర్తలు నిరసన తెలుపుతున్నారని వారిపై పోలీసులు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.

## 'బాబుతో నేను' కార్యక్రమంతో టీడీపీ పోరాటం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 26 (ప్రజా పాలన ప్రతినిధి ): మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకించాలని నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.'బాబుతో నేను' అనే కార్యక్రమానికి నరసరావుపేట పట్టణంలో స్థానిక 03 వార్డ్ నందు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డా. చదలవాడ మాట్లాడుతూ సైకో ప్రభుత్వాన్ని ప్రశ్నించి...బాబుతో నేను అంటూ గొంతెత్తి చాటాలని కరపత్రాన్ని పంపిణీ చేశారు. 92612 92612 నంబర్ కు మిస్ట్ కాల్ ఇచ్చి చంద్రబాబు అరెస్టును వ్యతిరేకించాలని,బాబుతో నేను అని చాటి చెప్పాలని డా.చదలవాడ పిలుపునిచ్చారు. చంద్రబాబని అర్ధరాత్రి వేళ,అనాగరికంగా అరెస్టు చేసిన విధానాన్ని ప్రజలంతా ఖండించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం,యువత భవిష్యత్ కోసం నిరంతరం తపించే చంద్రబాబు రాజకీయ కక్షతో అక్రమ కేసు పెట్టారని,ఆధారాలు లేని ఆరోపణలతో జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,షేక్ రఫీ, షేక్ బాషా,మధు,తాతారావు,పూర్ణ, బంగారం,బాలు,అబ్బూరి శీను,పెండ్యాల శివ,హరికృష్ణ,భాష,సుభాని,దావులూరి విజయలక్ష్మి,ఆంచ మాధవి, నాగలక్ష్మి, ఉదత రాజ్యలక్ష్మి,బాబావలి,సైదమ్మ,షేక్ నజీర్,హుస్సేన్,మస్తాన్ బి,అమీరున్,మహబుల, రంగమ్మ, మానుకొండ జాహ్నవి,బుజ్జి,కాంద్రతి సాంబయ్య,సంజీవరావు,గిద్దల వెంకటేశ్వర్లు,జ్బషీర్ అహ్మద్,జి క్రియ,వీరాంజి యాదవ్,పొత్తూరి శీను,తాళ్లూరు సత్యనారాయణ,షేక్ ఖలీల్,బాజీ,మొగిలిపువ్వ నాగలక్ష్మి,తిరుమలకొండ నరసింహారావు,షేక్ మాబు పాల్గొన్నారు.

## కెనడా వస్తువులను బహిష్కరించండి: "జన జాగరణ సమితి పిలుపు"




విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి కెనడా వస్తువులను బహిష్కరించాలని కోరుతూ జన జాగరణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు మద్దిలపాలెం జంక్షన్ తెలుగు తల్లి విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు మాట్లాడుతూ భారతదేశ సార్వభౌమాధికారానికి వ్యతిరేకిస్తున్న ఖలిస్తాన్ వేర్పాటువాద ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ ఆశ్రయం కల్పిస్తున్న కెనడా ఖలిస్తాన్ కు కేరాఫ్ అడ్రస్ గా మారింది. భారతదేశాన్ని ముక్కలు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యను వ్యతిరేకిస్తున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కు గట్టిగా గుణపాఠం చెప్పాలంటే భారతీయులు కెనడా వస్తువులను బహిష్కరించి దేశభక్తిని చాటుకోవాలి. కెనడా ప్రభుత్వానికి ధీటుగా సమాధానం చెబుతున్న భారత ప్రభుత్వానికి జన జాగరణ సమితి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో జన జాగరణ సమితి నాయకులు రామకృష్ణ శ్రీహరి, జగదీష్ మరియు ఎన్నారై జూనియర్ కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి గుంతల మయం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. :పూతలపట్టు- నాయుడుపేట ప్రధాన రహదారులు మేర్లపాక సమీపంలో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాటిని తక్షణమే మరమ్మత్తులు చేయాలని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారిలోతరచుగా ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో పెద్ద వాహనదారులు అదుపుతప్పి ద్విచక్ర వాహనాలను ఢీకొనే ప్రమాదం ఉందని, హైవే అధికారులు నిర్లక్ష్య ధోరణి వహించరాదని, తక్షణమే రోడ్డును బాగు చేయాలని తెలియపరుస్తున్నారు.

## మేరీస్ స్టెల్లా కాలేజ్ లో ఘనంగా వరల్డ్ టూరిజం డే సెలబ్రేషన్స్



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : వరల్డ్ టూరిజం డే సదర్భంగా మేరీస్ స్టెల్లా కాలేజ్ నందు ఎలోక్యూషన్ అండ్ పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు . కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జశింత క్వద్రస్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్నో టూరిస్ట్ డెస్టినేషన్ వున్నాయని ముఖ్యంగా విజయవాడ పిల్గ్రిం టూరిజం కు ఉదాహరణ గా చెప్పవచ్చు అని అన్నారు. ఎన్నో ఉద్యోగ ఉపాధి అవకాశాలు టూరిజం సెక్టర్లో వున్నాయని విద్యార్థులు వాటన్నిటినీ సద్వినియోగ పరచుకొనేల కెరియర్ ప్రారంభించాలి అని తెలిపారు. బ్యూలః నోయాల్ హిస్టరీ విభాగాధిపతి టూరిజం డే యొక్క ఆవశ్యకతను వివరించారు.. బహుమతి విజేత లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రశాంత దాస్ అధ్యాపకులు స్టూడెంట్స్ డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ ఉషా కుమారి,మరియు 200 స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## నూతన ఏర్పేడు ఎస్సైగా ఎస్.కే.జిలాని



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్.: నూతనంగా ఏర్పేడు ఎస్ఐ ను ఎస్. వి యూనివర్సిటీ క్యాంపస్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో ముందుగా విధులను నిరవర్తిస్తూ ఉండేవారు. ఎస్.కె జిలానిని బదిలీ మీదుగా ఏర్పేడు పోలీస్ స్టేషన్లో ఖాళీగా ఉన్న ఎస్ఐ పోస్టును భర్తీ చేశారు. నూతనంగా వచ్చిన ఎస్ఐ ను అంబేద్కర్ సంఘం నాయకులు పిల్ల పాలెం వాసుదేవులు, శంకరయ్య జై చంద్ర, కలిసి ఎస్ఐ గారిని సన్మానించడం జరిగింది.

## పల్లం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్.: నియోజకవర్గ స్థాయిలో శ్రీకాళహస్తిలోని ఆర్ పి బి ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటలు పోటీలలో బ్యాడ్మింటన్ ఆటలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు మాధురి స్నేహ పూజ జ్ఞాన ప్రసన్న సృజన హర్షవర్ధన్. పెళ్ళాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి ఆనంద్ మాట్లాడుతూ మా విద్యార్థులు పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనందుకు మాకు చాలా సంతోషంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వి బాబు, మెహర్ బాబా, రాజశేఖర్, రెడ్డప్ప, వార్నేశ్వరి ,రామసుబ్బమ్మ, గుర్రప్ప, సోమశేఖర్ ,రాజు ,చలపతి, రామచంద్రయ్య పాల్గొన్నారు.


## భారీ వ్యూస్ తో "స్కంద" రిలీజ్ ట్రైలర్!




టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రధాన పాత్రలో, డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ స్కంద. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అయితే రిలీజ్ కి దగ్గర పడుతుండటంతో మేకర్స్ నిన్న రిలీజ్ ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ ట్రైలర్ ఆడియెన్స్ ను విశేషం గా ఆకట్టుకుంటుంది. ట్రైలర్ కి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. 10 మిలియన్స్ కి పైగా వ్యూస్ తో దూసుకు పోతుంది. శ్రీ లీల లేడి లీడ్ లో నటించిన ఈ చిత్రంను శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మించడం జరిగింది. థమన్ సంగీతం అందించిన ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## స్టార్ హీరో కాళ్ళు మొక్కిన లారెన్స్

ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ లారెన్స్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం చంద్రముఖి2. రజినీకాంత్ హీరోగా, దాదాపు 17ఏళ్ల క్రితం వచ్చిన సినిమా చంద్రముఖి సినిమాకి ఇది సీక్వెన్స్ కావడం విశేషం. ఈ మూవీ విడుదలకు దగ్గరైన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 28వ తేదీన విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మూవీ టీమ్ అధికారిక ప్రకటన చేసింది. మరో రెండు రోజుల్లో ఈ సినిమా విడుదల అవుతుండటంతో, లారెన్స్ , రజినీకాంత్ ని కలిశారు. ఈ విషయాన్ని లారెన్స్ స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. రీసెంట్ గా రజినీకాంత్ జైలర్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు లారెన్స్ శుభాకాంక్షలు తెలియజేశాడు. అదేవిధంగా, తాను చంద్రమూవీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యానని, అందుకే, రజినీకాంత్ దగ్గర ఆశీస్సులు తీసుకున్నానని చెప్పాడు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక, ఈ చంద్రముఖి 2 విషయానికి వస్తే, తాజాగా ఈ మూవీ టీమ్ ప్రమోషన్స్ మొదలుపెట్టింది. కంగరనౌత్, లారెన్స్ హైదరాబాద్ వచ్చి, ఇక్కడ పలు ఇంటర్వ్యూల్లో పాల్గొనడం విశేషం. ఈ సీక్వెన్స్ మూవీలో అప్పుడు, రజినీకాంత్ నటించిన పాత్రలో ఇప్పుడు లారెన్స్ నటిస్తున్నారు. అప్పుడు చంద్రముఖిగా జ్యోతిక భయపెట్టింది. ఇప్పుడు, బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ భయపెట్టడానికి రెడీ అయ్యింది. నిజానికి ఈ సినిమా వినాయక చవితి సందర్భంగా విడుదల కావాల్సింది. కానీ, మేకర్స్ మూవీ విడుదలను వాయిదా వేశారు. ఇప్పుడు, ఈ సినిమాను సెప్టెంబర్ 28వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ సంస్థ ఈ సినిమాను తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ సినిమాకి పి. వాసు దర్శకత్వం వహిస్తున్నారు.



హార్రర్ కామెడీ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. .ఎమ్.ఎమ్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. చంద్రముఖి 2 తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు.

## పాయల్ రాజ్ పుత్ "మంగళవారం" రిలీజ్ ఖరారు.!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ అలాగే గ్లామరస్ హీరోయిన్ కూడా అయినటువంటి నటి పాయల్ రాజ్ పుత్ కోసం తెలిసిందే. ఓ పక్క హీరోయిన్ గా చేస్తూనే మరో పక్క ప్రముఖ దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కిస్తున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రమే "మంగళవారం". మరి ఫస్ట్ గ్లింప్స్ అండ్ టీజర్ లతో మంచి ఆసక్తి రేపిన ఈ చిత్రం థ్రిల్లర్ మూవీ లవర్స్ అటెన్షన్ ని అయితే తెచ్చుకుంది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ డేట్ ని అయితే ఇప్పుడు మేకర్స్ లాక్ చేసారు. ఈ చిత్రాన్ని ఈ నవంబర్ 17న పాన్ సౌత్ ఇండియా భాషల్లో అయితే రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. పాయల్ పై ఓ బ్యూటిఫుల్ పోస్టర్ ని డిజైన్ చేసి దాని ద్వారా అయితే ఈ అవైటెడ్ సినిమా రిలీజ్ ని లాక్ చేశారు. ఇక ఈ చిత్రానికి కాంతారా సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా మధుర మీడియా వర్క్స్ మరియు ఏ క్రియేటివ్ వర్క్స్ వారు అయితే నిర్మాణం వహించారు.




## శ్రీలీల కాదు ఆమె బెస్ట్ అంటున్న ఆ హీరో ఫ్యాన్స్..!

టాలీవుడ్ యంగ్ హీరోల్లో విపరీతమైన యూత్ ఫాలోయింగ్ హీరో విజయ్ దేవరకొండ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న విజయ్ దేవరకొండకు ఖుషి సక్సెస్ ఖుషి చేస్తుందని అనుకోగా అది కూడా నిరాశపరచింది. అయితే గుడ్డి కన్నా మెల్ల బెటర్ అన్నట్టుగా ఖుషి సినిమాకు మరీ వరస్ట్ టాక్ అయితే రాలేదు. మొదటి రోజు మొదటి ఆట పాజిటివ్ టాక్ తోనే మొదలైనా ఫైనల్ గా మాత్రం ప్రాజెక్ట్ లాస్ వెంచర్ గా మిగిలింది. ఈ సినిమాకు ప్రేమ చూపించినందుకు విజయ్ దేవరకొండ 100 మంది ఫ్యామిలీస్ కి 1 లక్ష చొప్పున ఇచ్చాడని తెలిసిందే. ఈ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ పరశురాంతో ఒక సినిమా గౌతం తిన్ననూరితో మరో సినిమా చేస్తున్నాడు. పరశురాం సినిమా ఆల్రెడీ సగానికి పైగా పూర్తైనట్టు తెలుస్తుంది. ఈ సినిమాను సంక్రాంతికి రిలీజ్ లాక్ చేస్తున్నారు. ఇక గౌతం తిన్ననూరి



సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని టాక్. జెర్సీ తో తెలుగు, హిందీ భాషల్లో తన సత్తా చాటిన గౌతం ఈసారి విజయ్ దేవరకొండతో అదరగొట్టే సినిమా చేస్తాడని అంటున్నారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా శ్రీలీలని ఫిక్స్ చేయగా ముందు ఓకే చెప్పిన ఆమె ఇప్పుడు సినిమా చేయనని అంటుందట. కారణాలు ఏంటో తెలియదు కానీ ఈ సినిమా నుంచి శ్రీ లీల బయటకు వచ్చేసినట్టే అని తెలుస్తుంది. శ్రీలీల ప్లేస్ లో రష్మిక మందన్నని తీసుకోవాలని మేకర్స్ ఆలోచన. అయితే విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ మాకు శ్రీ లీల వద్దు రష్మికనే కావాలని అంటున్నారు. శ్రీ లీల మిస్ అయ్యిందన్న బాధ ఏమి లేదని విజయ్ రష్మికలు మళ్లీ కలిసి నటిస్తే చూడాలని ఉందని అంటున్నారు. విజయ్ దేవరకొండ రష్మిక గీతాగోవిందం సినిమాకు కలిసి పనిచేశారు. ఆ సినిమాతోనే రష్మికకు స్టార్ క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత మళ్లీ డియర్ కామ్రేడ్ సినిమాకు కలిసి పనిచేశారు. అయితే ఆ సినిమా మాత్రం ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. గౌతం తిన్ననూరి సినిమాతో మరోసారి ఈ ఇద్దరు కలిసి నటించబోతున్నారు. ఆన్ స్క్రీన్ మీదే కాదు ఆఫ్ స్క్రీన్ లో కూడా విజయ్ రష్మికల మధ్య సంథింగ్ సంథింగ్ అని గుసగుస తెలిసిందే. ఈ కారణాల కోసమైనా విజయ్ ఫ్యాన్స్ రష్మికతో కలిసి మరో సినిమా చేయాలని కోరుతున్నారు. సో శ్రీలీల చేయకపోయినా పర్లేదు కానీ రష్మిక జోడీ కడితే ఆ కాంబో వేరే లెవెల్ అనేస్తున్నారు విజయ్ ఫ్యాన్స్. విజయ్ రష్మికల జోడీ అనగానే ఫ్యాన్స్ లో రెట్టింపు ఉత్సాహం వస్తుంది. మరి ఈ ఇద్దరు కలిసి చేయబోతున్న ఈ హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.


## "యానిమల్" లో రణబీర్ విలన్ ని రివీల్ చేసిన మేకర్స్.!




ఇప్పుడు బాలీవుడ్ సినిమా దగ్గర మంచి హైప్ లో ఉన్న పలు కొద్ది సంఖ్య చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రణబీర్ కపూర్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా మన టాలీవుడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తెరకెక్కిస్తున్న సాలిడ్ వైలెంట్ యాక్షన్ డ్రామా "యానిమల్" కూడా ఒకటి. మరి ఈ సినిమాపై నెక్స్ట్ లెవెల్ హైప్ ఇప్పుడు నెలకొనగా మేకర్స్ కూడా ఒక ప్రాసెస్ ప్రకారం ఒకో అప్డేట్ ని సినిమాలో పాత్రలని చేస్తున్నారు. అలా ఇప్పుడు సినిమా నుంచి రణబీర్ విలన్ ని అయితే పరిచయం చేశారు. బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ని అయితే ఓ పవర్ ఫుల్ లుక్ లో రివీల్ చేశారు. దీనితో రణబీర్ బాబీ డియోల్ ల మధ్య వార్ మాములు లెవెల్లో ఉండేలా లేదని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి హర్ష వర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా ఈ డిసెంబర్ 1న అయితే మేకర్స్ గ్రాండ్ పాన్ ఇండియా రిలీజ్ కి తీసుకొస్తున్నారు.

## తల్లైన ఆనందంలో స్వరా భాస్కర్

బాలీవుడ్ నటి స్వరా భాస్కర్ పండంటి ఆడ బిడ్డకు జన్మనించ్చింది. ఈ విషయాన్ని స్వరా భాస్కర్ ఫహద్ అహ్మద్ జంట సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. బిడ్డతో కలిసి ఉన్న స్వరా దంపతులు ఫోటోల్ని అభిమానులతో పంచుకున్నారు. అయితే విషయాన్ని మాత్రం స్వరా భాస్కర్ ఆలస్యంగా రివీల్ చేసింది. ఈనెల 23న కుమార్తె జన్మించిందని.. పేరు రబియాగా నామకరణం చేసినట్లు తెలిపింది. దీంతో అభిమానులు దంపతులకు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 2023 లో సమాజ్ వాద్ పార్టీ నేత నేత ఫహాద్ జిరార్ అహ్మద్‌ను స్వరా పెళ్లి చేసుకుంది. తొలుత కోర్టు ద్వారా



రహస్య వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత మార్చిలో మరోసారి పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత మార్చిలోనే తాను తల్లిని కాబోతున్నానంటూ ప్రకటించింది. బేబీ బంప్ ఫొటోలను కూడా షేర్ చేశారు. స్వరా భాస్కర్ 2009లో బాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత చాలా సినిమాలు నటించింది. గత ఏడాది రెండు చిత్రాలతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం 'మిస్టర్ ఫలానీ' అనే చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే స్వరా భాస్కర్ రాజకీయ నాయకుడిని పెళ్లి చేసుకోవడంతో సినిమాలకు రిటైర్మెంట్ ఇస్తుందని అంతా భావించారు. కానీ అందరి అంచనాలు తల్లకిందులు చేస్తూ అమ్మడు నటిగా కొనసాగింది. భర్త రాజకీయ నాయకుడైతే సినిమాలు మానేయాలా? అన్న కండీషన్ ని అమ్మడు చేధించింది. తాజాగా బిడ్డకు జన్మనించ్చింది. గర్భం దాల్చిన తర్వాత షూట్ లో పాల్గొంది. ప్రసవం నేపథ్యంలో కొన్ని నెలలు పాటు విశ్రాంతి తీసుకుంటుంది. అటుపై మళ్లీ యధా విధిగా వృత్తిలో బిజీ అయ్యే అవకాశం ఉంది. ఇటీవలే మరో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాని ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.